నవతెలంగాణ 1
హైదరాబాద్
గురువారం 18 మే 2023

పులి స్వరూపగౌడ్ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-ముషీరాబాద్



పులి స్వరూపగౌడ్ సేవలు చిరస్మరణీయమని పులి స్వరూప గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు పులి శ్రీశైలం గౌడ్, ప్రధాన కార్యదర్శి పులి ప్రదీప్ గౌడ్, కోశాధికారి పులి సందీప్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం పులి స్వరూప గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా రెయిన్ బో అనాధాశ్రమంలోని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె చేసిన కార్యక్రమాలకు ప్రతిరూపంగా ఆమె ప్రథమ వర్ధంతి సందర్భంగా అనాథ పిల్లలకు అన్నదానం చేయడం గర్వంగా ఉందన్నారు. స్వరూప గౌడ ఆశయాల సాధన కోసం తాము సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవళిక గౌడ్, సాన్విక గౌడ్, సహస్ర గౌడ్, మల్లేష్, రమేష్, సక్కుబాయి, రేఖ గౌడ్, అరుణ, ఉమా, సతీష్, బబ్లు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయి నుంచే మార్పు తీసుకురావాలి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



పాఠశాల స్థాయి నుంచే విద్యార్థిని, విద్యార్థుల్లో మానసికంగా మార్పు తీసుకురావాలని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు సూచించారు. బుధవారం తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ 6వ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. నేటి సమాజంలో పెచ్చరిల్లి పోతున్న విపరీత ధోరణులకు కారణంగా పాఠశాలల్లో సైకాలజిస్టుల నియామకాలను చేపట్టాలని సూచించారు.

ప్రయివేటు కాలేజీల ఫీజు దందా..!

- ఇష్టారాజ్యంగా నారాయణ విద్యా సంస్థల తీరు
- ఒక్క పర్మిషన్‌తో పదుల సంఖ్యలో కాలేజీల నిర్వహణ
- స్టార్, సూపర్ స్టార్, ఏసీ క్లాసులతో రూ.లక్షల్లో ఫీజులు వసూలు
- అధికారులకు ఫిర్యాదు చేసినా నో యాక్షన్
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న విద్యాశాఖ, ఇంటర్‌బోర్డు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నారాయణ వంటి కార్పొరేట్ కాలేజీలు తీరు తాము ఆడిందే ఆట.. పాడిందే పాట.. అనేలా ఉంది. విద్యార్థుల తల్లిదండ్రుల అమాయకత్వాన్ని, నమ్మకాన్ని ఆసరగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టా రీతిన వ్యవహరస్తున్నాయి. ఇరుకు గదుల్లో చదువులు చెబుతూ.. అడ్డగోలుగా రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ స్టూడెంట్స్ పేరెంట్స్‌ను పీల్చి పిప్పిచేస్తున్నాయి. కనీస సౌకర్యాలు ఉండవు. ప్రత్యేక తరగతుల పేరిట రోజంతా బట్టీ చదువులతో విద్యార్థులను మానసిక ఒత్తిడి గురి చేస్తున్నాయి. ఈ ఒత్తిడి తట్టుకోలేని పిల్లలు తల్లిదండ్రులకు భారం కావొద్దని భావించి ఆత్మహత్యలు ఒడిగడుతున్నారు. ఇలాంటి ఘటనలో ఏడాదిలో ఎక్కడో ఒకచోట జరుగుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. అందులో నారాయణ వంటి కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరిగితే అసలు పట్టించుకునే వారే లేకుండా పోయారు. విద్యాశాఖ, ఇంటర్ బోర్డుకి ఫిర్యాదు చేస్తే.. సంబంధిత అధికారులు వచ్చి.. చూసి వెళ్తారు తప్ప చర్యలు తీసుకోరని విద్యార్థి సంఘాలు నాయకులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నారాయణ వంటి కార్పొరేట్ కాలేజీల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

సర్కారు నిబంధనలకు.. 'నారాయణ' తూట్లు..

కాలేజీకి ఒకచోట పర్మిషన్ ఉంటే మరోచోట నిర్వహిస్తున్నారు. నారాయణగూడలోని నారాయణ కాలేజీ పర్మిషన్‌తో సికింద్రాబాద్, జూబ్లీహిల్స్, మాదాపూర్‌లో బ్రాంచీలు నడుపుతున్నారు. ఒక్క మాదాపూర్‌లో 30-40 కాలేజీలకు పర్మిషన్ లేదని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. ఇలా నగరంలో ఒక్క నారాయణ విద్యాసంస్థలకు సంబంధించి 50 కాలేజీల వరకు పర్మిషన్ లేకుండానే రన్ చేస్తున్నాయని చెబుతున్నారు. వాస్తవానికి కాలేజీకి 8 వేల చదరపు అడుగుల స్థలం ఉండాలి. ఆటస్థలం తప్పనిసరి. లేబొరేటరీతో పాటు సెక్షన్‌కు ఇద్దరు అధ్యాపకులుండాలి. 9 సెక్షన్లకు మించి ఉండకూడదు. ప్రతి సెక్షన్‌లో 88 సీట్లు అనుమతిస్తారు. భవనానికి ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ ఉండాలి. ఎక్కడో ఒకచోట తప్పిస్తే.. ఇవేమి అమలు కావడం లేదు. నగరంలో కొత్త భవనం కనిపిస్తే చాలు.. నారాయణ బోర్డు పెట్టేస్తారు. నారాయణ కాలేజీకి ఇంటర్ బోర్డు నిబంధనల పట్ల పట్టింపులేదు. ఇష్టారాజ్యంగా అదనపు సెక్షన్లు పెట్టి నడిపిస్తారు. ప్రాక్టికల్స్ చేయించిన పాపాన పోవడం లేదు. సైన్స్ గ్రూపులతో పాటు, ఆర్ట్స్, కామర్స్ గ్రూపులూ ఉండాలి. కానీ కార్పొరేట్ కాలేజీల్లో అసలు గ్రూపులే ఉండటం లేదు. ప్రయివేటు జూనియర్ కాలేజీల ఫీజులపై కచ్చితమైన చట్టం లేకపోవడం కార్పొరేట్ కాలేజీల పాలిట వరంగా మారింది. ఐఐటీ, నీట్ ఫౌండేషన్ అంటూ భారీ ఎత్తున ప్రచారంతో కాలేజీలు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తుపై ఆశతో అనేక కష్టాలు పడుతూ ఆయా కాలేజీల్లో చేర్పిస్తున్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని కాలేజీలు ఫీజులు పిండేస్తున్నాయి. నారాయణ వంటి కాలేజీలు స్టార్, సూపర్ స్టార్ పేరుతో రూ.లక్షల్లో ఫీజుల రూపంలో తల్లిదండ్రుల నుంచి వసూల చేస్తుండగా... ఏసీ పేరుతో రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు వసూలు చేస్తున్నారు. కానీ రోజుకు గంట కూడా ఏడి ఉండదు. అందులో ఒక రోజు పనిచేస్తే.. మరో రోజు పనిచేయదు. ఇక బుక్స్ పేరిట ఏటా రూ.కోట్లు దుండుకుంటున్నారు. అరకొరగా ఉండే అధ్యాపక సిబ్బందికి అతి తక్కువ వేతనాలిస్తూ, ఫీజుల విషయంలో విద్యార్థుల్ని మానసిక ఒత్తిడికి గురిచేస్తూ అవమానవీయంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు చెబుతున్నారు. ఇక వసతుల విషయంలో పట్టింపు ఉండదని.. సరిపడ టాయిలెట్లు లేక అమ్మాయిల అవస్థలు వర్ణనాతీతం. ఇక నిబంధనల ఉల్లంఘనపై అధికారులకు ఫిర్యాదు చేస్తే.. వస్తారు.. చూస్తారు.. వెళ్తారు. తప్ప యాక్షన్ ఉండదు. ఇలా అడుగడునా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న నారాయణ వంటి కాలేజీలపై విద్యాశాఖ, ఇంటర్‌బోర్డు కఠినంగా వ్యవహరించాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.



పర్మిషన్ లేని కాలేజీల్లోనే విద్యార్థుల సూసైడ్



ఇంటర్ బోర్డు పర్మిషన్‌తోనే విద్యాసంస్థలను నడుపుకోవాలి. పర్మిషన్ లేకుండా నడుపుతున్నారంటే ఇంటర్ బోర్డు అధికారులు రూ. లక్షలు కార్పొరేట్ విద్యా సంస్థల దగ్గర తీసుకుంటున్నారు కాబట్టే ఆయా కార్పొరేట్ కాలేజీలు పేద, మధ్యతరగతి ప్రజలను మోసం చేస్తూ.. అడ్డగోలుగా ఫీజులు దండుకుంటున్నారు. విద్యార్థుల సూసైడ్‌లకు ఇదే కారణం. ఇప్పటి వరకు సూసైడ్ చేసుకున్న దాదాపు 300 లకుపైగా విద్యార్థులు పర్మిషన్ లేని కాలేజీల్లోనే. వీటిని అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. నారాయణ వంటి కార్పొరేట్ సంస్థలతో పాటు పర్మిషన్ లేని కాలేజీలను సీజ్ చేయాలి. లేకుంటే రూ.లక్షల ఫీజు వసూళ్లు, అరాచకాలు, చావులు ఇలాగే కొనసాగుతాయి. **అశోక్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి**

కార్పొరేట్ కాలేజీల దోపిడీని అడ్డుకోవాలి



నారాయణ సంస్థలతోపాటు ఇతర కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల కోసం విద్యార్థులను వేధించడం దారుణం. కొద్ది రోజుల క్రితం జరిగిన రామంతాపూర్ నారాయణ కాలేజీ వేధింపులు విద్యార్థుల ప్రాణాల మీదకు తెచ్చాయి. వేధింపులకు పాల్పడుతున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. వెంటనే ప్రభుత్వం, ఇంటర్ బోర్డు కార్పొరేట్ కాలేజీల దోపిడీని అడ్డుకోవాలి. **జి.శ్యామ్, పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు**

నేటి మహాధర్నాను విజయవంతం చేయండి

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్
- హెచ్‌యూజే ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్ల కార్డుల ప్రదర్శన



నవతెలంగాణ-ఓయూ

జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇ.చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు. హెచ్‌యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు బుధవారం సికింద్రాబాద్, సీతాఫల్ మండి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్ల కార్డులు ప్రదర్శించారు. జర్నలిస్టులకు వెంటనే ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనీ, సీఎం ఇచ్చిన హామీని అమలు చేయాలనీ, జర్నలిస్టుల ఇతర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం కేసీఆర్ పలు సందర్భాల్లో హామీనిచ్చారని గుర్తు చేశారు. ఏండ్లుగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారనీ, ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే మహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలి రావాలని జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. సీనియర్ జర్నలిస్టు బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు రాజశేఖర్, హెచ్‌యూజే కార్యదర్శి జగదీష్, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు టీవీయస్ పద్మరాజు, హెచ్‌యూజే నాయకులు జి.రేనయ్య, జీవన్ రెడ్డి, ప్రతాప్, తలారి శ్రీనివాసరావు, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- త్వరలోనే రేకుల షెడ్డు నిర్మాణం
- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట



కార్పొరేట్ విద్యా సంస్థలకు దిటుగా ప్రభుత్వ పాఠశాలలను దీర్చి దిద్దుతున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్‌లోని గంగానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ.25.3 లక్షలతో పూర్తి చేసిన ఆధునీకరణ పనులను ఉపాధ్యాయులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చే క్రమంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారనీ, ఇందుకు "మన బస్తీ-మన బడి" ద్వారా వేల కోట్ల నిధులతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ తీసుకువస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే గంగానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి వసతి, టాయిలెట్ల సౌకర్యం, విద్యుత్ సరఫరాతోపాటు విద్యార్థులకు కూర్చోడానికి బెంచీలు, టెబుల్స్ వంటి సౌకర్యాలతో పాటు, తరగతి గదులను సుందరంగా తీర్చిదిద్ది, భవనానికి రంగులు వేసి ముస్తాబు చేయడమే కాకుండా పిల్లలు ఆడుకోవడానికి క్రీడా పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటుగా విరివిగా మొక్కలు పెంచి పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించనున్నట్టు తెలిపారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని మరిన్ని పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి ప్రయివేటుకు దీటుగా సిద్ధం చేయనున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు చదువుకుని మరింతగా రాణించాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఆర్.రోహిణి, డెప్యూటీ ఈఓఎం విజయలక్ష్మి, డెప్యూటీ ఐఓఎస్ ఎండీ ఖాజా నిజాముద్దీన్, సమగ్ర శిక్ష అభియాన్ కో-ఆర్డినేటర్ ఎస్.రజిత, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ కె.విజయలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మెన్ కె.స్వరూపరాణి, సంబంధిత ఇతర అధికారులు, గంగానగర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వినాయక్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాగ్ అంబర్‌పేట డివిజన్, వినాయక్‌నగర్‌లో రూ.22 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశలవారీగా అనేక అభివృద్ధి పనులు చేపడుతూ అంబర్‌పేట నియోజకవర్గం రూపురేఖలను మారుస్తూ ముందుకెళుతున్నట్టు తెలిపారు. సీసీ రోడ్డు పనుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వినాయక నగర్ లో చేపట్టాల్సిన మరిన్ని అభివృద్ధి పనుల గురించి స్థానిక నాయకులు ప్రజలతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, పులిజాల గెలవయ్య, శివాజీ యాదవ్, కనివేట నర్సింగ్‌రావు, శ్రీనివాస్ యాదవ్, మిరియాల శ్రీనివాస్, వెంకటేశ్, హబీబ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- తెలంగాణ నిరుద్యోగ జాక్ ఛైర్మెన్ వెంకటేష్
- మంత్రి సబిత ఇందిరా రెడ్డితో చర్చలు



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీచేయాలని తెలంగాణ నిరుద్యోగ జాక్ ఛైర్మన్ నీల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నిరుద్యగ అభ్యర్థులతో కలిసి విద్యాశాఖ మంత్రి సబిత ఇందిరా రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీల వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలల్లో 24 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఎయిడెడ్ పాటశాలల్లో 4900 టీచర్ పోస్టులు, ఆదర్శ పాటశాలల్లో 2000, కస్తూర్బా పాటశాలల్లో 1500 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నవి. ఇవిగాక ప్రభుత్వ పాటశాలల్లో 4 వేల కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేల పి.ఇ.టి. పోస్టులు, 5 వేల ఆర్ట్స్, క్రాఫ్ట్ అండ్ డ్రాయింగ్ పోస్టులు, 3 వేల లైబ్రేరియన్ పోస్టులు, 4 వేల జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 10 వేల అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నవి. ఇంత పెద్దఎత్తున ఖాళీగా ఉంటె భర్తీ చేయకుండా ఇటు విద్యార్థుల భవిష్యత్ అటు నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. ఒకవైపు ప్రభుత్వం పర్మినెంట్ టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు విద్యా ప్రమాణాలు దెబ్బ తింటున్నాయి. పర్మనెంట్ టీచర్లను నియమించకుండా టెంపరరీ టీచర్లకు రకరకాల పేర్లతో నియమించి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ విద్యాసంస్థలు రాష్ట్ర ప్రజలను దోచుకుని అప్పుల పాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటు కాలేజీలను క్రమబద్ధీకరించకపోతే ప్రజలే వాటిని మూసివేస్తారని హెచ్చరించారు. ఈ చర్చల్లో ఊర్మిళ, అనురాధ, శిరీష, రామాదేవి, స్వప్న, వెన్నల, శృతి, గీత తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం బీసీలు పోరుబాట పట్టాలి

- ఎన్నాళ్లు బానిల్లా బతుకుతారు
- ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు ప్రాధాన్యం
- బీసీ బంధు ప్రవేశపెట్టాలి
- బీఆర్ఎస్ బీసీ వ్యతిరేక ప్రభుత్వం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీలు తమ జనాభా ప్రకారం వాటా కోసం, రాజాధికారం కోసం పోరుబాట పట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో రాష్ట్ర బీసీ యువజన సంఘం సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. బీసీలు ఆయా పార్టీల జెండాలు మోసుకుంటూ ఎన్నాళ్ళు బానిస బతుకులు బతుకుతారని ప్రశ్నించారు. ఈ రాజకీయ పార్టీలు బీసీలను జెండాలు మోసే కార్యకర్తలుగా, జిందాబాద్‌లు కొట్టే కూలీలుగా చూస్తున్నారన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు మంత్రి పదవులతోపాటు రాజ్యసభ,, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్‌లతో 60 శాతం పదవులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. పార్లమెంట్ బీసీ బిల్లు పెట్టి చరిత్ర సృష్టించారు. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.38 వేల కోట్లు కేటాయించి రికార్డు సృష్టించారని చెప్పారు. బీసీలు ముఖ్యమంత్రి ఉన్న రాష్ట్రంలో కూడా బీసీలకు అధికారం, సంపద, బడ్జెటులో గౌరవంలో ఇంత ప్రాదాన్యత ఇవ్వలేదన్నారు. మన రాష్ట్రం ప్రభుత్వం బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంధన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల సమస్యలపై ఉన్నత స్థాయి సమావేశం జరిపి వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే "బీసీ బంధు" పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికీ రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, మల్లేష్, మోడీ రాందేవ్, వై.శ్రీనివాస్, పంజా జశ్వంతి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్‌పై నైపుణ్య శిక్షణ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ సహకారంతో సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్‌పై పీఎంకేవీవై 4.0 కింద ఎన్ఎస్‌డీసీ అండ్ ఏఐసీటీఈతో నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేయబడిన స్కిల్ ట్రెనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు గర్వంగా ప్రకటించింది. ఔత్సాహిక విద్యార్థులను సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ రంగంలో అవసరమైన నైపుణ్యాలు, పరిజ్ఞానంతో సన్నద్ధం చేయడం, డైనమిక్ టెక్నాలజీ పరిశ్రమలో వారి కెరీర్ వద్ధిని ప్రోత్సహించడం ఈ చొరవ లక్ష్యం. ఈఎస్‌సీఐ, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ మధ్య సహకారం నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో, సాఫ్ట్‌వేర్‌లో వృత్తిని కొనసాగించడంలో, యువతులను ప్రోత్సహించడంలో భాగస్వామ్య నిబద్ధతను సూచిస్తుంది.

డిజిటల్ ల్యాండ్‌స్కేప్

షెడ్యూల్ చేయబడిన ఈ నైపుణ్య శిక్షణ కార్యక్రమం అకాడెమియా, పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి రూపొందించబడిన సమగ్ర పాఠ్యాంశాలను అందిస్తుంది. ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మెథడాలజీలు, డేటాబేస్ మేనేజ్‌మెంట్, వెబ్ డెవలప్‌మెంట్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్‌తో సహా సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్‌లోని వివిధ అంశాలను కోర్సు కవర్ చేస్తుంది. ఈ ప్రారంభోత్సవ వేడుక నగరంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో జరిగింది. విశిష్ట అతిథులు, డైరెక్టర్, డాక్టర్ జి.రామేశ్వర్ రావు అండ్ ఈఆర్. సాయి కిషోర్, ఈఎస్‌ఐ నుంచి హెడ్, అధ్యాపకులు, పరిశ్రమ టెక్ మహీంద్రా నాయకులు సాయి ప్రశాంత్, బ్లాక్‌చెయిన్ డెవలపర్ ఈ వేడుకకు హాజయ్యారు. ఈ సహకారం గురించి ఈఎస్‌సీఐ డైరెక్టర్ డా.జి.రామేశ్వర్‌రావు మాట్లాడుతూ 'మేం థ్రిల్ అయ్యాం. సాఫ్ట్‌వేర్‌పై ఈ నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సెయింట్ ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్‌తో భాగస్వామి. ప్రోగ్రామింగ్, సాంకేతిక విద్య, సెయింట్ ఆన్స్ కళాశాలలో సీఎస్‌సీఐ నైపుణ్యాన్ని కలపడం ద్వారా మహిళా సాధికారత కోసం నిబద్ధత, మేం ఒక పరివర్తనాత్మక అభ్యాస అనుభవాన్ని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ కార్యక్రమం యువతులను రాణించడానికి అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుతుందని మేం విశ్వసిస్తున్నాం. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి పరిశ్రమ, దేశం డిజిటల్ వృద్ధికి దోహదం చేస్తుంది' అనితెలిపారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఆర్.పి. అమృత మాట్లాడుతూ 'ఈఎస్‌సీఐతో మా సహకారం సంపూర్ణ విద్యను అందించడం, మా విద్యార్థులకు సాధికారత కల్పించడం మా మిషన్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడానికి మేం సంతోషిస్తున్నాం. పరిశ్రమ నిపుణుల మార్గదర్శకత్వంలో మా విద్యార్థులకు వారి సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశాన్ని అందిస్తున్నాం. ఈ కార్యక్రమం మా పాల్గొనేవారికి ఉత్తేజకరమైన కెరీర్ అవకాశాలకు తలుపులు తెరుస్తుందని మేం విశ్వసిస్తున్నాం' అని తెలిపారు. ఈఎస్‌సీఐ హెడ్ సాయి కిషోర్ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్ ప్రాముఖ్యత, విద్యార్థులకు దాని ప్రయోజనాలపై సంక్షిప్త వివరణ ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ మహిత దావల కృతజ్ఞతలు తెలిపారు.

94 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. 94 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

గృహిణి అదృశ్యం

నవతెలంగాణ-ఓయూ



గృహిణి అదశ్యమైన ఘటన ఉస్మానియా విశ్వవిద్యాలయం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి వివరాల ప్రకారం హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8, జెఎస్ఎన్, కాలనీకి చెందిన ఎం.లక్ష్మి, భర్త సోమయ్య ఈ నెల 10వ తేదీన ఉదయం 7గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల వద్ద అరా తీయగా ఆచూకీ తెలియకపోవడంతో ఆమె కుమారుడు శ్రీధర్ ఓయూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు. సదరు మహిళలకు మతిస్థిమితంలేదు. వివరాలు తెలిసిన వారు 8712661263 ఈ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సైదులుకు సన్మానం

నవతెలంగాణ-ఓయూ



ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ (అంసా) ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులుగా ఎన్నికైన నామ సైదులును ఓయూ లా కళాశాల విద్యార్థులు బుధవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ లా విద్యార్థులు పట్టేటి సుధాకర్, కోరే మహేష్, భూతం రఘు, వేముల శివ, కోల మహేష్, రఫీ, గుండు రాజేష్ సతీష్, నగేష్, సురేష్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని యాచకుడు మృతి

నవతెలంగాణ-అడిక్‌మెట్



గుర్తు తెలియని యాచకుడు మృతి చెందిన ఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల విరాల ప్రకారం వీఎస్‌టీ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఫుట్ పాత్ పై బిక్షాటన చేస్తూ జీవితం సాగిస్తున్న గుర్తు తెలియని యాచకుడు (45) మృతి చెంది పడి ఉండడాన్ని గమనించి స్థానికులు నల్లకుంట పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యాచకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతుడి వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నారు.

కుట్టి వెల్లోడి ప్రభుత్వ హాస్పిటల్‌ను అధునాతనంగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-ఓయూ



సీతాఫల్‌మండిలో అన్ని అధునాతన హంగులతో కుట్టి వెల్లోడి ప్రభుత్వ హాస్పిటల్‌ను కొత్తగా ఏరియా హాస్పిటల్ తరహాలో తీర్చిదిద్దాలని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. హాస్పిటల్ కొత్త భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.12.75 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో కొత్త భవనాల నిర్మాణ పనులను చేపట్టే అంశంపై బుధవారం పద్మారావు గౌడ్ సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. రవాణాశాఖ మంత్రి, ఆర్‌టీసీ చైర్మన్, ఆర్‌టీసీ ఎండీతో డిప్యూటీ స్పీకర్ పద్మారావు స్వయంగా సంప్రదించి కుట్టి వెల్లోడి పాత హాస్పిటల్‌ను మెట్టుగూడలోని ఆర్‌టీసీ బిల్డింగ్‌లోకి తాత్కాలికంగా తరలించేందుకు ఏర్పాట్లు జరిపారు. అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తరలింపునకు కూడా వెంటనే ఏర్పాట్లు జరపాలనీ, వీలైనంత త్వరగా కొత్త భవన సముదాయం నిర్మించేందుకు ఏర్పాట్లు జరపాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కొత్త హాస్పిటల్ భవనాల నిర్మాణం తీరు తెన్నులను ఈ సందర్భంగా సమీక్షించారు. అన్ని ఆధునాతన హంగులు కొత్త హాస్పిటల్‌లో కల్పించాలనీ, ప్రసూతి సేవలు మొదలుకుని అన్ని వైద్య పరీక్షల నిర్వహణ, శస్త్ర చికిత్సలకు అనువుగా హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ సక్కుబాయి, వివిధ వైద్య కేంద్రాల అధికారులు, వైద్య విధాన పరిషత్ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

నేడు డబుల్ బెడ్ రూం ఇండ్లు ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కమలానగర్‌లో నిర్మించిన 210 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ సముదాయాన్ని గురువారం రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించనున్నారు. ఈ ఇండ్ల నిర్మాణాన్ని మొత్తం రూ. 16 కోట్ల 27 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించారు. రూ.15 .50 లక్షల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టారు. ఈ కాలనీకి 100 కె.ఎల్ లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్, విద్యుత్ సౌకర్యంతో పాటుగా 15 షాపులు కూడా ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ పాల్గొంటారు.

నాలా పూడికతీత పనులను ముమ్మరం చేయండి



నవతెలంగాణ-అడిక్‌మెట్

రామన్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అశోక్‌నగర్ నాలాకు ఆనుకుని ఉన్న అన్ని చోట్ల నాలా పూడికతీత పనులను ముమ్మరం చేయాలని కార్పొరేటర్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అశోక్ నగర్ లో జరుగుతున్న నాలా పూడికతీత పనులను బుధవారం సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న వర్షా కాలం దృష్ట్యా నాలా పరివాహక ప్రాంతాల్లో ప్రజలకు వరద నీటితో సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముందు ఉన్న లోతు కంటే మరింత లోతుగా పూడికతీత జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు వినయ్ కుమార్, నాయకులు ఆకుల సురేందర్, ఎం.ఉమేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, కాంట్రాక్టర్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కారం

నవతెలంగాణ-అడిక్‌మెట్



ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ మదర్ హై స్కూల్లో పదో తరగతి పరీక్షల్లో 10/10 వచ్చిన విద్యార్థులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రావులపాటి మోజస్, మాధవ్, రవి యాదవ్, రాజు చారి, సునీల్, ఎం.వి జనార్ధన్ పాఠశాల చైర్మన్ పుష్పలత పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మొండెం లేని మహిళ తల కలకలం..

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మలక్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తీగలగూడలోని మూసీ కాలువ వద్ద మొండెం లేని మహిళ తల లభ్యం కావడం సంచలనం రేపింది. పోలీ సులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. బుధవారం ఉదయం 7:30 గంటలకు తీగలగూడలోని మూసీ కాలువ వద్ద నల్లటి కవర్‌లో మొండెం లేని మహిళ తలను పారిశుధ్య కార్మికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని తలను స్వాధీనం చేసుకుని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన మహిళ వయసు 30-45 ఏండ్ల మధ్య ఉంటుందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. పరిసర ప్రాంతాల్లో హత్య చేసి తీసుకువచ్చారా, లేక వేరే ప్రాంతం నుంచి తీసుకువచ్చి పడేశారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మహిళ మొండెం, ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు సమీపంలోని సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అలాగే సౌత్‌జోన్ అడిషనల్ డీసీపీ ఆనంద్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఈనెల 20న ఉచిత హెల్త్ క్యాంప్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఈనెల 20వ తేదీన కామినేని హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ గన్ ఫౌండ్రీ డివిజన్ ఉ పాధ్యక్షులు జగదీష్ గుప్తా తెలిపారు. బుధవారం కోఠిలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదిన గుజరాతీ గల్లీలోని చిన్న గణపతి దేవాలయం వద్ద ఉన్న గుజ రాతీ ప్రగతి సమాజ్ భవన్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ హెల్త్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నకిలీ ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ గుట్టురట్టు

- నలుగురు నిందితుల అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నకిలీ ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ గుట్టును ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు రట్టు చేశారు. నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి ఫేక్ ఐడీకార్డులు, పాస్‌పోర్ట్స్, విదేశాలకు చెందిన పత్రాలు, బ్యాంక్ స్టేట్ మెంట్స్, రూ.18వేల నగదుతోపాటు రూ.7,02,970 నగదును బ్యాంక్‌లో ఫ్రీజ్ చేశారు. బుధవారం డీసీపీ జానకి మీడియాకు వివరాలను తెలిపారు. సికింద్రాబాద్‌కు చెందిన జీ.వీ.దుర్గా నాగేశ్వర సిద్దార్థ్, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ఎన్.ప్రభాకర్ రావు, బోడుప్పల్‌కు చెందిన జీ.నాగరాజులు ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఉన్నత చదువులకు, విజిటింగ్ వీసాపై అమెరికాతోపాటు ఇతర దేశాలకు వెళ్లేవారికి కావాల్సి వారికి నకిలీ పత్రాలను తయారుచేసి పంపిస్తున్నారు. అందుకు ఒకొక్కరి నుంచి లక్షల్లో వసూళ్లు చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ముగ్గురు నిందితులతోపాటు పత్రాలు కొనుగోలు చేసిన నిజామాబాద్‌కు చెందిన జే.నాగేశ్వర్‌ని అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు డీ.జానకీ, మురళీధర్, ఇన్‌స్పెక్టర్ ఏ.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు ప్రారంభం

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్, పూడూరు రైతు వేదికలలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను శుక్రవారం మేడ్చల్ జిల్లా జడ్జి శుక్రవారం ప్రారంభిస్తారని మండల వ్యవసాయ అధికారి అర్చన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూడూరు గ్రామంలో ఉదయం 9గంటలకు, రాయిలాపూర్ గ్రామంలో 10 గంటలకు ప్రారంభిస్తారని అన్నారు. పారా లీగల్ వాలంటీర్ల ద్వారా రైతుల హక్కులు, భాధ్యతలు ,సమస్యల పరిష్కారానికి చట్టపరమైన మార్గాల గురించి అవహన కల్పించినట్టు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని డీపీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 26వ వార్షికోత్సవంలో బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ శాస్త్రి, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు , బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వెంకటస్వామి, యూసుఫ్, అనిల్ , ప్రభాకర్ , పద్మజ రెడ్డి , కాలనీ ప్రెసిడెంట్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మేడ్చల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానన్న హామీని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి నిలబెట్టుకోని కాలేజ్ ప్రారంభం అయ్యేటట్టు చూడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మేడ్చల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాల నుంచి విద్యార్థులు, ఎస్ ఎఫ్ఐ పోరాటాలు చేస్తున్నా పాలకులు పట్టించుకో లేదన్నారు.మంత్రి మల్లారెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తీసుకొచ్చి బిల్డింగు కట్టించేంతవరకు తన సీఎంఆర్ కళాశాలలో నడిపిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురించి ఇప్పుడు ఎక్కడా మాట్లాడట్లేదని విమర్శించారు. మేడ్చల్ నియోజకవర్గంలో మండలనికి ఒక్క జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్న మంత్రి హామీ నిల్లబెట్టు కోవలని కోరారు. విద్యార్థుల, నియోజకవర్గాల్లో ఉన్న సమస్యల్ని మర్చిపోయి తన వ్యక్తిగత కళాశాల గురించి ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.మేడ్చల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నియోజవర్గంలోని ప్రతి మండలంలో ఒక్క జూనియర్ కళాశాల ఏర్పాటు చేయకపోతే మంత్రిని అడుగడుగున అడ్డుకుంటామన్నారు.

సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- సుభాష్ నగర్ డివిజన్ డీపీ కాలనీలో 61 రోజు పాదయాత్ర



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని డీపీ కాలనీలో "ప్రగతి యాత్ర"లో భాగంగా 61వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించి.. చేపట్ట వలసిన పనులను తెలుసుకున్నారు. కాగా పార్క్ అభివృద్ధి, సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి కాలనీవాసులు తీసుకురాగా అక్కడే ఉన్న అధికా రులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. వాటి వ్యయ ప్రణాళికలు సిద్ధం చేసి త్వరలోనే పూర్తి చసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ పాపమ్మ , డీజీఎం అప్పల నాయుడు, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్ , సీనియర్ నాయకులు వెంకటస్వామి, యూసుఫ్ , మన్నన్, అనిల్ ప్రభాకర్ , పద్మజా రెడ్డి ,విష్ణు, శేఖర్, కాలనీ ప్రెసిడెంట్ శేఖర్ గౌడ్ , సుధీర్ రెడ్డి, రంగస్వామి, ఖాజా , శ్రీనివాస్, పథ్వి , వీరేశం గౌడ్ ,వాసు, లలిత గౌడ్ , శీను , లలిత్ కుమార్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు రవి కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు, బుధావారం మసీదు బండలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ కూకట్ పల్లి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. స్థానిక బీజేపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్తకర్తలుపాల్గొని రవి కుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ - కూకట్ పల్లి

'కల్యాణ లక్ష్మి'తో పేదలకు పెద్దన్నగా సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ - కూకట్ పల్లి

రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో 137 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా నిరు పేద ఆడబిడ్డ పెండ్లికి 1 లక్ష 116 రూపాయలు అందించి సీఎం కేసీఆర్ వారికి పెద్దన్నగా మారారని తెలిపారు. దేశంలో మరెక్కడా ఈ పథకం లేదన్నారు. అనేక ప్రాజెక్టుల ద్వారా బీడువారిన భూములను పచ్చని పంట పొలాలుగా మార్చిన ఘనత కేసీఆర్ చెల్లుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, పగుడాల శిరీష బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

ఈనాటి యువతే రేపటి భవిష్యత్తు అనిఎమ్మెల్యే మాధవరం కష్ణారావు అన్నారు. కూకట్ పల్లి శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో బుధవారం చైతన్య యాదవ్, సంతోష్, మహేష్ ఆధ్వర్యంలో జరిగిన యూత్ ఇంట్రాక్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నేడు రాజకీయ నాయకులు తీసుకునే నిర్ణయాలే యువత భవిష్యత్తుకి మార్గదర్శకాలు కూడా అవుతాయని అనడంలో సందేహం లేదన్నారు. ఇందుకు నిదర్శనం.. మంత్రి కేటీఆర్ ఎన్నోవేల పరిశ్రమలను నేడు ముందుచూపుతో హైదరాబాద్ మహానగరానికి తీసుకువచ్చి భవిష్యత్తులో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా చర్యలు తీసుకోవడం గొప్ప పరిణామం అన్నారు .అలాగే భవిష్యత్తును దష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ కాలేశ్వరం వంటి నీటి ప్రాజెక్టులు నిర్మించి ఒకప్పుడు బీడు భూములుగా ఉండే నేలలను పంట భూములుగా మార్చారని చెప్పారు. ఫణి ముదిరాజ్, శ్రీధర్, విశ్వనాథరెడ్డి ,లడ్డు, 130 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



సునీల్ శర్మను కలిసి టీఎస్‌పీఈఏ బృందం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన సచివాలయం ప్రారంభమైన తర్వాత మొదటిసారిగా తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్(టీఎస్‌పీఈఏ) బృందం బుధవారం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందించి శాలువా సన్మానించారు. టీఎస్‌పీఈఏ ఇన్‌చార్జి ప్రెసిడెంట్ వెంకట నారాయణ రెడ్డి సెక్రటరీ జనరల్ సదానందం, శివశంకర్, శ్రీధర్, జనప్రియ, గోపాల్ రావు, కిషోర్ కుమార్, శ్యాంసుందర్ రెడ్డి, సురేష్ కుమార్ , పి.వి.రావు, పవన్ కుమార్, ప్రశాంత్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

నేడు దంపనబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

శెట్టిబలిజ సంఘం జంట నగరాల అధ్యక్షులు(వై. ఎఫ్. సి. ఏ.) మల్లారెడ్డి నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు, సంఘ సేవకులు, దంపనబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారం సాయంత్రం మల్లారెడ్డి నగర్‌లోని ఆయన నివాసం వద్ద నిర్వహి స్తున్నట్టు బుధవారం ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ కులస్తులు, పలు జిల్లాల, నియోజకవర్గ, కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరవ డంతోపాటు ప్రజా ప్రతినిధులు, సన్నిహితులు, పాల్గొం టారని తెలిపారు.

ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయాలి

- రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్య దర్శులు కే.ఏసురత్నం, మంద వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

జూన్ 6,7 తేదీల్లో మేడ్చల్ పట్టణంలో జంగా లక్ష్మయ్య పంక్షన్ హాల్ లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్ష కార్య దర్శులు కే.ఏసురత్నం, మంద వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మేడ్చల్ జిల్లాలో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే కె.పి. వివేకానందలకు వేరువేరుగా కరపత్రాలు అందజేసి మహా సభల విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సిబ్బంది పక్షాన ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తూ 10వ పీఆర్సీ, 11వ పీఆర్సీ జీఓ. నెంబర్ 14 వేతనాలు పెంపు కోసం సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిండలో అలుపెరుగని పోరాట పటిమ కలిగిన సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. భవిష్యత్తు ఉద్యమాల నిర్వహణ కోసం ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర మహా సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.మహాసభలను ఉద్యోగ, కార్మిక సిబ్బంది జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు డాక్టర్. రాములు తదితరులు పాల్గొన్నారు.

పెలికాన్ సిగ్నల్స్ ఎంతో ఉపయోగకరం

- నగర సీపీ సీవీ ఆనంద్
- ట్యాంక్‌బండ్‌పై పెలికాన్ సిగ్నల్స్‌ను ప్రారంభించిన నగర సీపీ సీవీ ఆనంద్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పెలికాన్ సిగ్నల్స్ ఎంతో ఉపయోగ కరమని నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. బుధవారం ట్యాంక్‌బండ్‌పై పెలికాన్ సిగ్నల్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు సీపీ సుధీర్‌బాబుతో కలిసి సీపీ మాట్లాడారు. నగరంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ప్రజలు ఉపయోగించడం లేదన్నారు. ట్రాఫిక్‌లో రోడ్ దాటేందుకు పెలికాన్ సిగ్నల్స్ చాలా ఉపయోగపడుతాయన్నారు. హైదరాబాద్‌లో 30 పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతీ పెలికాన్ సిగ్నల్ వద్ద వాలెంటీర్స్ ఉన్నారని చెప్పారు. ప్రతీ ఏడాది రోడ్డు ప్రమాదాల్లో 45 శాతానికి పైగా పాదాచారులే చనిపోతున్నారని, ఈ ఏడాది ఇప్పటి వరకు 50 మంది పాదాచారులు మృతి చెందినట్టు తెలిపారు. రోడ్డు దాటుతున్న సమయాల్లోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పెలికాన్ సిగ్నల్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా మహిళల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.పెలికాన్ సిగ్నలింగ్ సిస్టమ్ ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. మూడు కమిషనరేట్ పరిధిల్లో సిగ్నల్ సిస్టమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. కొన్ని దేశాల్లో ఇలాంటి సిస్టమ్ ఆటోమేటిక్‌గా పనిచేస్తున్నాయని తెలిపారు. ఫుట్‌పాత్‌లు, పెలికాన్ సిగ్నల్స్ ఉపయోగంపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసుల కోసం బ్యాగ్ కిట్, బాడీ ఓన్ కెమెరాలు కిట్స్ అందజేశారు. ఈ కార్యాక్రమంలో జాయింట్ సీపీ గజారావుభూపాల్‌తోపాటు జీహెచ్ఎంసీ నోడల్ ఆఫీసర్ ప్రియాంకా, ట్రాఫిక్ ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that my client **KAMMARI DATHATHREYA S/o. KAMMARI RAMACHANDRAIAH** entered in to Agreement of Sale of property bearing no.115, admeasuring 100.00 Sq.Yards or equivalent to 83.6 Sq.Mtrs, in Survey No.51/P, situated at Bandlaguda Village & Under Bandlaguda Jagir Municipal Corporation, Gandipet Mandal, Rangareddy District, Telangana State with Mrs. V. CHANDRAKALA W/o. V. BALA CHARY on 16th February, 2023. If anybody having any objections regarding this property within 7 days from this date of publication, if there are no third party claims/objections in respect of the said property and thereafter no claims/objections will not be entertained.

M. Sada Siva Kumar Reddy, B.Com. B.L
Advocate & Notary
Flat No.102, Saraswathi Enclave, Bhagya Nagar Colony, Opp. KPHB, Kukatpally, Hyderabad-72, Telangana State.
Ph: 98480 44395

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Malkajgiri Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Smt. Vukanti Rajyalaxmi, W/o. V.V.L. Narasimha Rao, aged about 56 years, Occupation: Housewife, R/o. H.No.5-49, Ayyapa Nagar Colony, Phase-II, Dammaiguda Village, Keesara Mandal, Medchal-Fialkajgiri District,** has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property

"A" SCHEDULE OF PROPERTY:-

All that the piece and parcel of the House bearing No.3-3/A, on Open Plot bearing No.6 Part, in Survey No.404, admeasuring an area of 66 square yards or its equivalent to 55.17 square meters, Situated at Dammaiguda H/o.Nagaram Village, Keesara Mandal, Medchal-Malkajgiri District, within limits of Dammaiguda Municipality and bounded by:-

North : Plot No.7, **South** : Plot No.5, East : 5" Wide Lane, **West** : Plot No.6 Part,

"B" SCHEDULE OF PROPERTY:-

All that the piece and parcel of the Plot No.7 Southern Part, admeasuring 50 square yards or its equivalent to 41.8 square meters, in Survey No.404, Situated at Dammaiguda H/o.Nagaram Village, Keesara Mandal, Medchal-Malkajgiri District, within limits of Dammaiguda Municipality and bounded by:-

North : Plot No.7 Part, **South** : Plot No.6, **East** : Plot N.16, **West** : 40" Wide Road, as security for the loan availed by her If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD. Mobile No.9963874156

NOTICE
IN THE COURT OF THE HON'BLE II.ADDL JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR
O.S.No. 259 of 2021

Between:-
Chinthala Anantha Srinivas & another ...Plaintiffs.
AND
Chinthala Anuradha & others. ...Defendants

To,
D4] Chinthala Usharani W/o. Late Nagaiah age 68 years, Occupation: Household,
D5] Chinthala Ashok Kalyan S/o. Late Nagaiah age 43 years, Occupation: Pvt Employee,
D6] Chinthala Anil Babu S/o. Late Nagaiah age 41 years, Occupation: Pvt Employee,
D7) Chinthala Ajay Babu S/o. Late Nagaiah age 39 years, Occupation: Pvt Employee,
D8] Chinthala Amarnath S/o. Late Nagaiah age 37 years, Occupation: Pvt Employee,
Defendant No.4 to 8 are R/o. 16-2-835/2/B, New Saidabad colony Hyderabad.

Whereas the above named Plaintiffs have filed the above Suit against you for Partition and separate possession of their share in the suit property.

Take notice that the above Suit is **posted on 05-06-2023** for your appearance and in case of your failure to appear in person or through an advocate on the said date **at 10:30 am** before the Hon'ble II Addl. Junior Civil Judge Karimnagar the matter will be heard and determined in your absence.

(By the order of the Hon'ble Court)
Sd/-
R. KIRAN SINGH
Advocate.
H.No. 3-5-249, Azmathpura, Karimnagar.

NOTICE
IN THE COURT OF THE I ADDITIONAL DISTRICT (TELANGANA STATE) DISTRICT JUDGE AT KARIMNAGAR
O.P.No. 337 of 2019.

Between:-
Janagama Saramma. ...Petitioner.
And
Dharmender Yadav and others ...Respondents.

To,
R-2:- Mohd Aslam Pasha, S/o. Mohd Abdul Wahab, Age 45 years, R/o. W-4, Co- operative Industrial Estate, Narsapur "X" Road, Balnagar, Hyderabad. (Owner of Hydrolic Crane bearing No.TS-07-EY-1267).

Whereas the above named Petitioner filed a Petition Under Section 166 (1) (a) of M.V. Act for grant of compensation on account of the injuries sustained by the Petitioner in a motor vehicle accident involving the Hydrolic Crane bearing No. TS-07-EY-1267, being owned by you and whereas the notices sent to you by the Court several times and by post are returned as un-served. Hence substitute service is ordered against you.

Take Notice that the above O.P. is stands **posted to 2-6-2023** for your appearance and Counter if any, and in case your failure to appear by person or through an Advocate on the said date **at 10.30 a.m.** before the Court mentioned above, the matter will be heard and determined in accordance with law.

//BY ORDER OF THE COURT//
Sd/-
(E. DILLESHWAR REDDY)
Advocate, Karimnagar, Telangana State.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.No. 291 OF 2023

Between:
Gaddam Maheshwari and others .....Plaintiffs
And
1.Bangaru Premraj and another .....Defendants

To,
All concerned

Please take notice that the above named Plaintiff filed the above said suit for declaration to declare her as only legal heirs of deceased Gaddam Ram Narayana S/o. Late Gaddam Pentaiah who died on 25.01.2023 to claim the House premises bearing No. 8-371/6/B, on plot bearing Number. 136, on a land of admeasuring 100 sq. yards, in survey Nos,94/ఒ, situated at Saibaba Nagar Colony, Chintal, Quthbullapur municipal circle and Mandal, GHMC, Medchal-Malkajgiri District (Earlier Rangareddy) the above said suit is posted for 28.06.2023 for your appearance as such any person or persons having any claim or objection in this regard may appear before the above said Hon'ble court on **28.06.2023 at 10.30 A.M** either in person or through advocate failing which the matter will be heard and disposed off as per law.

(By order of the court)
M/s.J.Ram Krishna
A.Hussain,
Paramjith Singh,
H.No.48-19, Rami Reddy Nagar, Quthbullapur Municipal circle and Mandal, GHMC, Medchal District.
Ph: 9440168144

PUBLIC NOTICE

The General public hereby informed that **Sri. D. RAVI KUMAR S/o. Sri. D. YADAIAH**, aged about 44 years, Occ: Business, R/o. H. No. 2-92/A, Nanakaramguda Village, Serilingampally Mandal under GHMC Serilingampally Circle, Ranga Reddy District, Telangana State., has approached the Malkajgiri Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Sri. D. RAVI KUMAR and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the House No. 2-92/1, (PTIN /Assessment No. 1119913736), in Gramakantam, admeasuring 190 Sq. yds., or 158.84 Sq. mts., Situated at Nanakramguda Village, Serilingampally Mandal, Under GHMC Serilingampally Circle, Ranga Reddy District, Telangana State and bounded by: **NORTH** : 14' Wide Road, **SOUTH** : House of S. Shadev, **EAST** : House No. 2-91 of Pavan Singh, **WEST**: House No. 2-92 of D. Narsimha

P. SRINIVASA RAO
Advocate
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apartments, Uppal, Hyderabad - 500 039 Cell : 9346666438

BEFORE THE ARBITRATOR, OFFICE OF THE DISTRICT COOPERATIVE OFFICER, YADADRI-BHUVANAGIRI DISTRICT, AT: BHUVANAGIRI
A.R.C. No. 25 OF 2023

BETWEEN :
M/s. The Co-Operative Tenant Farming Society Limited, Malkapur, (Regd. No.20689/1952, deemed regd under TCS Act,1964) Rep. by its President. ...Petitioner
A N D
Eedudula Ramesh S/O. Late E.Venkataswamy, and 28 others ... Respondents

TO,
1. B.P. Agarwal S/O. Late Nagarmal Agarwal, aged 63 yrs, Occ: Business,
2. Smt. Santosh Agarwal W/O. B.P. Agarwal, aged 58 yrs, Occ: House hold,
3. Suresh Kumar Agarwal S/O. B.P. Agarwal, aged 42 yrs, Occ: Business,
4. Sanjay Agarwal S/O. Late Bachan Prasad, aged 36 yrs, Occ: Business,
5. Vishnu Agarwal S/O. Late Bachan Prasad, aged 46 yrs, Occ: Business,
6. Manju Agarwal W/O. Suresh Kumar Agarwal, aged 38 yrs, Occ: House hold, the above parties 1 to 6 are R/O. 3-5-45, Ram Koti, Hyderabad-T.S.
7. Hansa Jain D/O. Kamal Jain, aged 36 yrs, Occ: House hold,
8. Savitha Jain D/O. B.P.Agarwal, aged 38 yrs, Occ: House hold,
9. Pinky Agarwal D/O. Ramaji Agarwal, aged 36 yrs, Occ: House hold, The above parties 7 to 9 are R/O. Flat no.201, 2 nd Floor, Sridevi Castle, Avanthinagar, Bashir bagh, Hyderabad -T.S , and
10. M/s. V.G.P. Housing Pvt Ltd, (regd under companies Act 1956), with its head office at V.G.P.Square, No.6, Dharmaraja koil street, Saidapet, Chennai- 600015; Hyderabad off: Shop no.138, 1 st floor, Babukhan Estate, Basheer bagh, Hyderabad-500029; Rep by its Director.

Please take notice that the petitioner filed the above ARC against all of you and others, and the same stands posted for your appearance on 27-05-2023. There fore you are hereby directed to be present on the said date at 2-30 PM before this authority, either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

By the order of the Arbitrator, Office of the DCO, Bhuvanagiri.

Sd/- S.Jaipal Reddy,
Advocate.Bhongir.

IN THE COURT OF THE HON'BLE I ADDL.DISTRICT JUDGE, R.R. DISTRICT, AT :: L.B.NAGAR
A.S. No. 14 of 2022

BETWEEN:
Smt.Darga Andalu .....Appellant/Defendant
AND
Dokuri Satyamma and another .....Respondents/Plaintiffs

To,
Dokuri Satyamma, W/o.Late Narsimha Reddy, Aged about 65 years, R/o.H.No.1-110, Mallikarjunanagar,Peerzadiguda, Ghatkesar Mandal,Ranga Reddy District

The above named appellant/defendant has filed the above appeal against Judgment and Decree passed in O.S.No. 2570 of 2008, Dt.18.01.2018 on the file of the court of the Hon'ble II Addl. Senior Civil Judge, Ranga Reddy District at L B.Nagar, The above case is posted to 05.06.2023. The above named persion (Dokuri Satyamma) is hereby directed to appear before the Hon'ble Court on the said date at 10.30 a.m. by person or through their pleader, failing which the matter will he decided on merits.

(BY ORDER OF THE COURT)
M/s. B.SRINIVASULU,
Asma Begum Associates & Advocates
Office at Flat no.211, Santosh Plaza Apartments, Santoshnagar X-Roads, Hyderabad-59. Cell: 9849097394

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL - CUM- XXV ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD.
M.V.O.P.No. 1800 of 2019

Between:
L. Raghu Ram Reddy ....Petitioner
AND
Anjaneyulu, S/o. Chandraiah, Aged about 32 years, Occ: Driver, R/o. 7-33/1, Parvathapuram, Ghatkesar, Medchal Malkajgiri-Dist. .....Respondent No.3

NOTICE

Where as on the above name petitioner filed a petition against the Respondent No.3 and others for the compensation under section M.V.Act, and you are hereby required to appear in this court on 23-05-2023 at:10:30 AM in person or by pleader duly instructed able to answer relating to the above proceedings. If you default of your appearance on the aforesaid day the matter will be heard and appropriate orders will be passed. And the matter will be decided in your absence as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.VENKATESHAM
ADVOCATE
Flat No.206, Sri Laxmiplaza Apartments, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad-500 082, Mobile No. 9848052623
Mail Id:vnktshnirmala@gmail.com

NOTICE
IN THE COURT OF THE HON'BLE II. ADDL. JUNIOR CIVIL JUDGE, CUM- VI ADDL METROPOLIATN MAGSITRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT L.B.NAGAR
O.S.No. 356 OF 2023

BETWEEN:
1)Nimmaganti Vijaya Laxmi W/o Late Bandi Rachaiah
2) Dr. Bandi Srinivas S/o Late Bandi Rachaiah
3) Bandi Srilatha D/o Late Bandi Rachaiah
4) Mrs. Sri Priya Das W/o Tejasvi Achyutu Das
All R/o 3-9-43 Flat No. 403, Indira Heights, Sharada Nagar, Ramanthapur, Hyderabad ....Plaintiffs
AND
1) The Thasildar (Mandal Revenue Officer) Uppal, Medchal-Malkajgiri District
2) To All concerned ...Defendants

General Public are informed that the Plaintiffs have filed the above suit in OS No. 356/2023 on the file II. Addl. Junior Civil Judge Cum- VI Addl Metrpoolitan Magsitrate, Medchal-Malkajgiri district, at L.B.Nagar for the decleration of legal heirs of Late Bandi Rachaiah and for also decleration of owenrs suit of the suit property belonging to plaintiffs to suceed the estate of Late Bandi Rachaiah. The case is posted on 18-07-2023 at 10:30 AM, if any person/s have any objection they may appear before the Hon'ble Court in person or through their counsel failing to appear on the said date the Hon'ble court will proceed with the matter and the case will be decided on merits.

By the Order of the Court
Sd/-
P.Amarender Reddy,
A.Chakravarthy
J.Rakesh Kumar
(Advocates)
R/o 17-1-388/P/91, Laxmi Nagar Colony, Saidabad, Hyderabad-500059
Cell : 9246501212

IN THE COURT OF THE HON'BLE XXVI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, HYDERABAD
IA NO 1339 of 2022
IN
OS NO 414 of 2019

Between:
S.Satyanarayana Reddy and another ....Petitioners/ Proposed Def No.9 & 10
And
P.Rama Krishna ... Respondent/Plaintiff
Shereyar&others ..Respondent/Defendant
To
Defendant No.6,8 and 9

6.Mr.M.Ramesh Babu,S/o.M.Krishna Murthy,Aged about 44 yrs, Occ: Business R/o.H.No.11-12-34, Navaya Arcade, R.K.Puram, Road No.1, Kothapet, Hyderabad
8. M/s.Swapna Sudha Constructions A Partnership firm, having its office at H.No.6-2-738/E/9/A, Asmangadh Malakpet, Hyderabad Rep. by its Managing Partners
9. Dr.Madugula Swapna Kumari (Managing Director of Defendant No.7 Partnership firm) W/o.LateDr.M.Sudhakar Reddy, R/o.Plot No.376-D, GHMC.No.8-2-293/82/J111/376-D, Road No.82, Jubilee Hills, Hyderabad

Please take notice that the Petitioners/ Proposed Defendant No.9 and 10 have filed above I.A.No.1339/2022 in the OS No.414/2019 to implead the petitioners herein as Defendant No.9 and 10 in the above matter. The Hon'ble Court had orderednotice by way of publication against No.6,8 & 9 and posted the matter on 07.06.2023 for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court either in person or through Advocate on **07.06.2023 at 10.30 AM** failing which, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
M/s.Laxminarayana& Associates
Advocates
Flat No.203, 2nd Floor, Sri Sai Krishan Residency Aravind nagar, Domalguda Hyderabad – 500 029

వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాచారం



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డీఈ శ్రీనివాస్, శ్రీవాణి సిల్వర్ జూబ్లీ వివాహ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని దంపతులను శాలువతో సత్కరించారు. బుధవారం నాచారం కౌండిన్య నగర్ లో జరిగిన ఈ వేడుకల్లో శ్రీనివాస్ దంపతులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గడ్డం రవికుమార్, సాయిజెన్ శేఖర్, పిట్టల నరేష్ ముదిరాజ్, ఎండీ రఫీక్, అప్సర్ ఖాన్, వినోద్ పాల్గొన్నారు.

బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-కాప్రా



అమీర్ పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కైలాస గిరికి చెందిన గోగి వర లక్ష్మి అనారోగ్యం తో మరణించడంతో వారి కుమారుడు విశాల్‌కు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి తమ ట్రస్టు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాదెండ్ల నవీన్, జోసఫ్, పిల్లికండ్ల బాల రాజు, రామకష్ణ, మల్లేశ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

అవుట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలి

- యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ యూసుఫ్, ఎం. నరసింహాలు
- డైరెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా

నవతెలంగాణ కంటోన్మెంట్



రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి, అవుట్సోర్సింగ్ టెక్నీషియన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ యూసుఫ్, ఎం నరసింహాలు డిమాండ్ చేశారు. బుధవారం ఈఎస్ఐ డైరెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈఎస్ఐ డైరెక్టరేట్ పరిధిలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బంది వేతనాల పెంపుదల విషయంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి ఈఎస్ఐ డైరెక్టర్ పరిధిలో పనిచేసే అవుట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి సమాన వేతనాలు ఉండేవని తెలిపారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి రూ. 32363/-లు చెల్లిస్తుండగా ఈఎస్ఐ ఆస్పత్రిలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి మాత్రం కేవలం రూ. 22750/- మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ల్యాబ్ టెక్నీషియన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లో రూ.27,300 చెల్లిస్తుండగా ఈఎస్ఐలో మాత్రం రూ. 22,750 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ విషయమై అధికారులను పలుమార్లు అడిగినా సమస్య పరిష్కారం కానందుకు నిరసనగా ధర్నా కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు. ఈనెల 4వ తేదీన సమ్మె నోటీసు అందజేశామని అయినా స్పందించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రుల ముందు సిబ్బంది ధర్నా చేపట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవుట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి 35 క్యాజువల్ లీవులు అమలు చేస్తుండగా ఈఎస్ఐ ఆస్పత్రుల్లో మాత్రం 23 మాత్రమే అమలు చేయడం అన్యాయమన్నారు. ఈఎస్ఐ డైరెక్టర్ నిర్లక్ష్యం వల్ల గత రెండు సంవత్సరాలుగా అవుట్సోర్సింగ్ సిబ్బంది తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ గౌతమ్ అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీలతో సుదీర్ఘంగా జరిపారు. అనంతరం ఆయన రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో సమ్మెను వాయిదా వేసినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, నర్సింగ్ సిబ్బంది నాగమణి, మేరీ, సుమలత, కళ్యాణి, మంగమ్మ, స్వాతి తదితరులతోపాటు దాదాపు 200 మంది అవుట్సోర్సింగ్ సిబ్బంది ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారించకపోతే ఆందోళనలు



- నందికంటి శ్రీధర్

నవ తెలంగాణ- నేరేడ్ మెట్

సమస్యలు పరిష్కారించక పోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర 53 రోజులుగా కొనసాగు తుంది. అందులో భాగంగా బుధవారం మచ్చ బొల్లారం డివిజన్‌లో కొనసాగింది. నందికంటి శ్రీధర్ మాట్లా డుతూ మోసపూరిత, అమలుకు నోచుకోని ఎన్ని కల హామీలతో కేసీఆర్ సర్కార్ అధికారం లోకి వచ్చింద న్నారు. పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. గ్యాస్ ధరలు రూ 1250 దాకా పెంచారని ధ్వజమెత్తారు. 133 డివిజన్‌లోని తుర్కపల్లి లోడ్రయినేజ్ వ్యవస్థ ప్రజలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. అక్కడక్కడ బోర్లు ఉన్నా పని చేయకుండా మిగిలి పోయాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేస్తామని, ఆడపడుచులకు గ్యాస్ రూ. 500 కే వచ్చే విధంగా కృషి చేస్తామని, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తా మని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, అశోక్ రెడ్డి, డోలి రమేష్, యాదగిరి, కష్ణ గౌడ్, శ్రీపాల్ రెడ్డి డివిజన్ ప్రెసిడెంట్ పవన్ ,సూర్య ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, పాండు, పాతాలు రవీందర్ రెడ్డి, ఓంకార్, రాజు, వీనస్ మేరీ , ఫాహిమ, విజయలక్ష్మి, నిర్మల, నజియ తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ మిషన్ తరలించవద్దని ధర్నా



నవతెలంగాణ-కాప్రా

స్కానింగ్ మిషన్ తరలించవద్దని కోరుతూ బీజేఆర్ కాలనీ ప్రెసిడెంట్ ఎస్‌పి రహీమ్, బీఆర్ఎస్ లీడర్ షేర్ మనెమ్మ, భగర్ నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, జమ్మిగడ్డ వాసులు కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జమ్మిగడ్డ వాసులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోరాడి తెచ్చుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత సంవత్సరం నుంచి స్కానింగ్ చేస్తున్నారని.. ఇప్పుడు ఆ స్కానింగ్ మిషన్ తరలించుతున్నారని తెలిపారు. వేలాదిమంది పేదలు నివసించే జమ్మిగడ్డ ప్రాంతంలో ఉన్న స్కానింగ్ యంత్రాన్ని జీహెచ్ఎంసీ పరిధి నుంచి తీసుకొని ఎక్కడ ఉన్న జిల్లాలోని అర్యోగ్య కేంద్రానికి తరలించడం శోచనీయమని పేర్కొన్నారు. స్కానింగ్ మెషిన్‌ను తరలించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, పంతులు నరసింహ, శ్యామ్ సుందర్ రెడ్డి, సత్తమ్మ, గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు .

బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా తమ్ముని వివాహానికి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి , రాజు వంశరాజ్ ఇతర సభ్యులు హాజరయ్యారు.

నవతెలంగాణ-కాప్రా



బాధితునికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నేరేడ్ మెట్

బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో బాధపడుతున్న ఓ బాధితుడికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ఎంఎస్ఎస్ఓ) ద్వారా రూ లక్ష ఆర్థిక సహాయం అందచేశారు. నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీకి చెందిన సంజయ్ రంజన్ బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో బాధపడుతు న్నాడు.దీనికి తోడు బాధితుడి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. దీంతో కుటుంబ సభ్యులు ఇటీవల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిశారు. ఇటీవల బాధితుడిని పరామర్శించిన సమయంలో తాను అండగా ఉంటానని, అధైర్య పడొద్దని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ మేరకు ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా లక్ష రూపాయలను పేషంట్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పంపించారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి ఈ డబ్బులను బాధితుడికి అందచేశారు.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఆపద లో ఉన్న వారికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అండగా ఉంటుందని తెలిపారు. బాధితుడు మాట్లాడుతూ.. తనను పరామర్శించడమే గాకుండా, ఆర్థిక సహాయం ను అందజేసి, మానవత్వం ను చాటుకున్నారనిఎమ్మెల్యే కు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేరేడ్ మెట్ డివిజన్ నాయకు లు కె. చెన్నారెడ్డి, రాజు, మహేష్, బబ్లూ, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సెవెన్ హిల్స్ మోడల్ స్కూల్ ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-మల్కాజ్‌గిరి







గౌతంనగర్ డివిజన్‌లోని మల్లికార్జున నగర్‌లో ఉన్న సెవెన్ హిల్స్ మాడెల్ స్కూల్ విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గొప్ప పేరును తీసుకవచ్చారని స్కూల్ కరస్పాండెంట్ బి. శేషాసాయి, ప్రిన్సిపాల్ యామిని తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాల్లో వై.గౌతం 9.3 జీపీఏ, పి. గాయత్రి, ఎస్ పూజిత 9.2 జీపీఏ సాధించారని అన్నారు. నూటికి నూరు శాతం విజేతలుగా నిలిచారని అన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, అభినందించింది.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకురా మల్లారెడ్డి అన్నారు. కీసర మండల కేంద్రంలో కోటి రూపాయలతో చేపట్టనున్న నూతన గ్రంథాలయ భవనం నిర్మాణ పనులకు మంత్రి శంకు స్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అన్నీ హంగులతో ఉత్తమంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్ర రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దయాకర్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మెన్ వెంకటేష్,ఎంపీపీ ఇందిరా, సర్పంచ్ మాధురి, మండల ఎంపీటీసీలు, సర్పంచ్లు, మండల పార్టీ అధ్య క్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కానాజిగూడ శ్మశాన వాటికలో సదుపాయాలు కల్పిస్తా

నవతెలంగాణ -నేరేడ్‌మెట్



వెంకటాపురం డివిజన్ పరిధిలోని కానాజిగూడ శ్మశాన వాటికలో సదుపాయాలు కల్పిస్తానని కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు అదేశాలు మేరకు బుధవారం కార్పొరేటర్, స్థానికులతో కలిసి కానాజిగూడ శ్మశాన వాటికను పరిశీలించారు. దీనిలో మౌళిక సదుపాయలు కల్పించాలని కోరుతూ స్మశాన వాటిక కమిటీ సభ్యులు, కార్పొరేటర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ కార్తీక్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్ రావు, బస్తీ వాసులు సదానం ద్, కన్న, నిరంజన్, వేణు, రఘు, నీతు ,రాజు, బీఆర్ఎస్ నాయకులు భాస్కర్, మోసిన్, సుధేష్, మల్లేష్, మైవన్, లక్ష్మీ నారాయణ, జాంధార్, లక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నా రు

ఓల్డ్ గాంధీ నగర్‌లో పర్యటించిన సాయన్న కుమార్తెలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ ఏడో వార్డులోని ఓల్డ్ గాంధీనగర్‌లో సమస్యలు పరిశీలనకు గాను దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తెలు లాస్యనందిత, నివేదిత పర్యటించారు. వార్డు అధ్యక్షుడు తేజ పాల్‌తో పాటు వారు పర్యటిస్తూ స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, బోర్‌వెల్ వాటర్‌లో డ్రైజర్, సీసీ రోడ్ల సమస్యలు స్థానికులు చెప్పారు. అలాగే ముఖ్యంగా బస్తీ దవాఖాన ఏర్పాటు విషయంపై స్థానికులు ప్రస్తావించారు. ఈ సందర్భంగా నివేదిత, నందితలు మాట్లాడుతూ. గాంధీనగర్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణ పరిష్కారం కోసం అధికారుల దష్టికి తీసుకుపోయి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మెన్ శ్రీనివాస్, రవీందర్ గుప్త, సంతోష్, సదానంద్, బాస్కర్, దయాక్, శాంత మూర్తి, శ్రీధరన్, రాజేష్, రూప్, సుజాత మనీల, చంద్రకళ, తంగమ్మ పాల్గొన్నారు.

నవోదయనగర్ బస్తీలో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ-కాప్రా



మీర్పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోనీ నవోదయనగర్ బస్తీలో స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు పర్యటించి తాగునీటి సరఫరా, డ్రయినేజీ సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ బస్తీకి ఎగువ భాగంలో ఉన్న ఇండ్ల వరకు కూడా మంచినీటి పైప్ వేయించి ప్రతీ ఇంటి వరకు మంచినీటిని చేరవేసే భాధ్యత తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్, లైన్ మెన్ విజయ్, కాలనీ సంక్షేమ సంఘ నాయకులు కత్తుల రాజ్ కుమార్, భూపతి అశోక్, కొయ్యడ జయపాల్, నవీన్ గౌడ్, నవీన్, లింగం, అనిల్, స్థానిక నాయకులు ఉల్లెమ్ బాలరాజు, దండెం నరేందర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

అన్నదానం మహదానం

- బీఆర్ఎస్ కీసర మండల అధ్యక్షుడు జలాల్ పురం సుధాకర్ రెడ్డి



వతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

అన్నదానం మహదానం అని బీఆర్ఎస్ కీసర మండల అధ్యక్షుడు జలాల్ పురం సుధాకర్ రెడ్డి అన్నారు. కీసర మండలం లోని నర్సంపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ సందర్భంగా 3 రోజులు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఒక సేవ అని, అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది అని పేర్కొన్నారు. అన్నదానం చేసిన సుధాకర్ రెడ్డిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, నర్సంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ సత్తమ్మ పెంటా చారీ, ఉప సర్పంచ్ స్వప్న శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ సభ్యులు వేణుగోపాల్, కృష్ణ, మల్లేష్, శేఖర్, సంజీవ కుమార్, ఉపేందర్ చారీ, సనాల సదాశివ చారీ, గ్రామ పెద్దలు బల్వంత రెడ్డి, బండారి కష్ణ, నారాయణ, కటికె నర్సింహ, కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మొరుగు రవీందర్, బీఆర్ఎస్ కీసర మండల మీడియా సెల్ అధ్యక్షులు గొరంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ దీపిక

నవతెలంగాణ-కంటోన్మెంట్



సమ్మర్ క్యాంపు ముగించుకున్న హాస్టల్ విద్యార్థులకు మోండా డివిజన్ కార్పొరేటర్ దీపిక క్రీడా పరికరాలను అందజేశారు. ఆశ్రిత, స్నేహగర్, రెయిన్‌బో హోమ్స్ నాలా బజార్‌లోని ఆశ్రిత హోం, లక్ష్య ఉడాన్ హోమ్, తదితర హోమ్‌లు వారు సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించగా అతిథులుగా కార్పొరేటర్‌లు దీపిక, చీర సుచిత్ర పాల్గొన్నారు. సమ్మర్ క్యాంపులో నెల రోజులపాటు పిల్లలు నేర్చుకున్న ఆటపాటలు, కరాటే ప్రదర్శనలు, గాజుల తయారీ విధానాన్ని వారు ప్రదర్శించారు. అనంతరం పదో తరగతి, ఇంటర్ పాసైన విద్యార్థులకు కార్పొరేటర్ దీపిక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎటువంటి సమస్య ఉన్న ఎటువంటి అవసరాలు ఉన్నా మా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తామని కార్పొరేటర్లు హామీ ఇచ్చారు.

శ్రీరామ్‌నగర్‌లో బీటీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీలో చేపట్టిన బీటీ రోడ్డు పనులను బుధవారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్ గౌడ్‌లు కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాము గౌడ్, శేఖర్, కృష్ణా రెడ్డి, ఉపేందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, పుష్పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ చౌరస్తాలో చలి వేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప బైకు పెయింట్ అధినేత మెకానిక్ హరిబాబు గౌడ్ బాలాపూర్ చౌరస్తాలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికే ప్రతి సంవత్సరం తన సొంత ఖర్చుతో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో మంది బాట సారుల దాహార్తిని తీర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- ఘట్కేసర్

ఘనపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేముల మల్లికార్జున్ గౌడ్ నానమ్మ వేముల జంగమ్మ, ఘనపురం గ్రామ గౌడ సంఘం సభ్యులు వేముల శ్రీరాములు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్‌తో కలిసి బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. తర్వాత వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల పరమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నానావత్ రూప్ సింగ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ వేముల సత్తయ్య గౌడ్, వార్డు సభ్యులు చిలుగురి భాస్కర్, కో - ఆప్షన్ సభ్యులు నానావత్ సురేష్ నాయక్, మాజీ వార్డు సభ్యులు వేముల శంకర్ గౌడ్, నాయకులు వేముల మహేశ్వర్ గౌడ్, వేముల పరమేష్ గౌడ్, తాటికొండ మల్లేష్ గౌడ్, వేముల శంకర్ గౌడ్, వేముల శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్



నవతెలంగాణ -వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ 1లో షిరిడి సాయిబాబా ఆలయం 21వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకుల గృహ నిర్మాణం కోసం కార్పొరేటర్ తన వంతుగా రూ. 25వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకట రెడ్డి, ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, కార్యదర్శి సాయిరాం, ఆలయ చైర్మన్ సోమిశెట్టి మోహన్, ఆలయ ప్రధాన కార్యదర్శి పర్వత్ రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ రెడ్డి, కోశాధికారి కనకరాజు, ప్రసాద్ రమణ, శైలేష్, ఆంజనేయరావు, ఎల్బీనగర్ నియోజకవర్గం ఐటీ సెల్ కన్వీనర్ శ్రీనివాస్ శర్మ, డివిజన్ కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు రవికుమార్, గోపాల్, శశి, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట్ డివిజన్

కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా శివకుమార్



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా చంపాపేటకు చెందిన కారుకొండ శివకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి మల్రెడ్డి రాంరెడ్డి బుధవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన శ్రీపాల్ రెడ్డి, ఇంచార్జి మల్‌రెడ్డి రాంరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికలలో పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సారయ్య, మాతంగి యాదగిరి, మొగలిపువ్వు నారాయణ, తోకటి కిరణ్, రేండ్ల శివ, గడ్డం వెంకటేశ్, జంగయ్య, రాము యాదవ్, చింటూ, తిరుపతి, రణధీర్, మహిళా అధ్యక్షురాలు సుజాత, యాదమ్మ, మాధవి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ జాతీయ బీమా ఏజెంట్ల

సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్ఐసీ జాతీయ బీమా ఏజెంట్ల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్మన్ జనపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల లియాఫీ జాతీయ కార్యవర్గ సమావేశాలు న్యూ ఢిల్లీలో జరిగినట్లు ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్మన్ జనపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. జాతీయ అధ్యక్షుడిగా శ్యామల చక్రవర్తి. లియాఫీ జాతీయ సెక్రెటరీ జనరల్‌గా సౌత్ ఇండియా హైదరాబాద్ డివిజన్ నుండి ఎస్ బి శ్రీనివాసాచారి, జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎమ్మెస్ మూర్తి, జాతీయ కోశాధికారిగా బి. శ్రీరామ్‌లను ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ దిల్‌సుఖ్ నగర్ బ్రాంచ్ లియాఫీ కార్యవర్గ అధ్యక్షుడు రాంబాబు, సెక్రటరీ రామస్వామి, కోశాధికారి పద్మావతిల ఆధ్వర్యంలో జాతీయ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్మన్ జన్నేపల్లి శ్రీనివాస్ రెడ్డి, స్టాఫ్ యూనియన్ కార్యవర్గం, బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, బ్రాంచ్ సీనియర్ ఏజెంట్ నాయకులు కే సుబ్బారావు, రామ్మోహన్ సుదర్శన్, రాపోలు సుధాకర్, వెంకట్ రెడ్డి, కృష్ణారావు డివిజన్ నాయకులు కోటయ్య, సుదర్శన్, శ్యామయ్య శ్రీనివాస్ గౌడ్ గజానందు మురళీకృష్ణ పాల్గొన్నారు.

'స్పీడ్ బ్రేకర్లతో ప్రమాదాల నివారణ'



నవతెలంగాణ - చైతన్యపురి

స్పీడ్ బ్రేకర్ల వలన కొంతవరకు ప్రమాదాలను నివారించవచ్చని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా అన్నారు. దిల్ సుఖ్ నగర్ బస్ డిపో పక్కన ఉన్న కూడలిలో గౌతమ్ మోడల్ స్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్లు లేనందున ప్రమాదాలు జరుగుతున్నాయని జీహెచ్ఎంసీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దీంతో గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి స్థానికులతో కలిసి బుధవారం స్పీడ్ బ్రేకర్లు వేయించారు. ఈ క్రమంలో కార్పొరేటర్ వాటిని పరి శీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రసాద్, శంకర్, కృష్ణ ప్రసాద్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వినోద్ యాదవ్, రాష్ట్ర యువ మోర్చా కల్చరల్ కన్వీనర్ నవీన్ యాదవ్, ఇంచార్జి జి.రామ్మోహన్ పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు

నర్సింహ మృతికి సంతాపం



నవతెలంగాణ- నాగోల్

ప్రజా నాయకులు ఈర్ల నర్సింహ అకాల మరణానికి చేతి వృత్తి సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు బొడ్డు పల్లి కృష్ణ, నాయకులు, కార్యకర్తలు బుధవారం సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ .. ఈర్ల నర్సింహ తన జీవితాన్ని అన్ని రకాల చేతి వృత్తి దారులు, పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాటాలు చేశారని కొనియడారు. అనంతరం ఆయన మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పదిలో సత్తా చాటిన మెగాసిటీ విద్యార్థులు



నవతెలంగాణ- సిటీబ్యూరో

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మెగాసిటీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని చైర్మన్ సుబ్బారెడ్డి, డైరెక్టర్ స్వాతి ప్రిన్సిపాల్ వాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా స్కూల్ నందు విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా, సులువైన పద్ధతిలో పాఠాలు చెబుతుంటారని వివరించారు. ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెప్పారు. ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు కమ్యూనికేషన్ స్కిల్ డెవలప్మెంట్, ముఖ్య అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలంటే ఇప్పటినుండే కష్టపడే తత్వం ఉండాలని తెలిపారు. మా స్కూల్ నుండి పూర్వ విద్యార్థులు మంచి స్థానాలలో ఉద్యోగాలు చేస్తుండడం మాకు గర్వంగా ఉందన్నారు. 10/10 ముగ్గురికి శ్రీ వైష్ణవి, లక్ష్మీ చైత్ర, ప్రచిత, రఘురాం, జతిన్ ప్రణయ్, 9.8 గాయత్రి, భాను ప్రసాద్, సహస్ర యాదవ్, శివ చరణ్, శశాంక్, సౌజన్య, సుమేర ధనుష్, ఉమారాణి, యోగితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వాతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ మున్సిపల్ అభివృద్ధికి కృషి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్‌లో రూ. 40లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేటర్ బద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్‌లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే మా నినాదాలు, విధానాలు అని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డీఈఈలు అశోక్ రెడ్డి, జ్యోతి, నాదర్‌గుల్ ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్, పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చుక్క శివకుమార్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి సిల్వర్ సాంబశివ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్

మంత్రిని కలిసిన వినాయక హిల్స్ కార్యవర్గ సభ్యులు

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని అల్మాస్ గూడ 5వ డివిజన్ వినాయక హిల్స్ ఫేస్ 2లోని నూతన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు బుధవారం డివిజన్ కార్పొరేటర్ బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



'ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి'



నవతెలంగాణ - ఘట్కేసర్

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నానావత్ శివాజీ నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల, జిల్లా అధికారులు స్పందించి బ్రాంచీల పేరుతో ప్రారంభిస్తున్న పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకున్నా కానీ ముందస్తు అడ్మిషన్లు చేస్తూ, హెూడింగ్ పెడుతున్నా కనీసం మండల అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. హాస్టల్ బుకింగ్ పేరిట విద్యార్థుల దగ్గర నుంచి ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులకు ముందుగానే యూనిఫామ్స్, బుక్స్ తీసుకోవాలని మెసేజ్లు చేస్తూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైయినా అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధి శ్రీరామ్ నగర్ కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శ్రీరామ్ నగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు పనులను బుధవారం కాలనీ సభ్యులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిక్ సిటీ ఏఈ రణధీర్, కాలనీ అధ్యక్షులు రాము గౌడ్, శేఖర్, జ్ఞానేశ్వర్, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువు పరిరక్షణకు న్యాయ సహాయం అందజేస్తాం

- ఆలిండియా న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మాసబ్ చెరువు పరిరక్షణకు న్యామ సహాయం అందజేస్తామని ఆలిండియా న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ తెలిపారు. మాసబ్ చెరువు కబ్జాకు గురవుతున్న విషయం తెలుసుకున్న ఆలిండియా న్యాయవాదుల సంఘం బృందం బుధవారం చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తుర్కయాంజల్‌లోని మాసాబ్ చెరువును సుందరీకరణ పేరుతో ఎంతో అభివృద్ధి చేస్తుంటే..అక్రమార్కులు యథేచ్ఛగా చెరువును కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాత్రి సమయాల్లో చెరువులోని మట్టిని వందల కొద్ది లారీలతో తోడేస్తున్నారని ఆరోపించారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలనే చెరువు కబ్జాకు గురవుతుందని మండిపడ్డారు. కేవలం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పక్కదోవ పట్టిస్తూ కబ్జాదారుల కు వత్తాసు పలుకుతున్న అధికారులపై న్యాయ విచారణ చేయాలని, దీనికి కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చెరువును సర్వే చేసి ఎఫ్‌టీఎల్ హద్దులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాసాబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు రొక్కం చంద్రశేఖర్ రెడ్డి, బచ్చిగళ్ల రమేష్, ప్రముఖ న్యాయవాది అరుణ్ కుమార్, రమావత్ కళ్యాణ్ నాయక్, రావుల వీరేశం, మైలారం బాబు, మహేందర్ రెడ్డి, పార్థసారథి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రూప పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా

రెండోసారి నర్సింహారెడ్డి నియామకం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడిగా చల్లా నర్సింహారెడ్డి రెండోసారి నియామకమయ్యాడు. ఈ మేరకు బుధవారం ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రంగా రెడ్డి జిల్లాతో పాటు మరో 8 జిల్లాలకు కూడా నూతన జిల్లా అధ్యక్షులను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. అనంతరం పలువురు చల్లా నర్సింహారెడ్డిని కలిసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి



నవతెలంగాణ -సంతోష్ నగర్

విద్య పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. బండ్లగూడ మండలంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బండ్లగూడ డిప్యూటీ డీఈవో విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలు రోజురోజుకూ మితిమీరి పోతున్నాయని మండిపడ్డారు. 2023-2024 సంవత్సరం అకాడమీ ప్రారంభం కాకముందే ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పట్నం కార్యదర్శి యన్.కోటిరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు జె. శంకర్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ గోపాల్‌రావుకు

సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ



నవతెలంగాణ - బడంగ్‌పేట్

డిఫెన్స్ ఉద్యోగుల సంఘం ఆలిండియా నాయకుడు కామ్రేడ్ గోపాల్ రావును బుధవారం సీపీఎం నాయకులు పరామర్శించారు. ఇటీవల గోపాల్‌రావు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. విషయం తెలుసుకున్న సీపీఎం పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ మెంబర్ కామ్రేడ్ డిజి నరసింహారావు, పట్నం రాష్ట్ర నాయకులు ప్రసాద్, సీపీఎం నాయకులు కిషోర్‌లు బడంగ్‌పేటలోని తన నివాసంలో గోపాల్ రావును కలిసి, పరామర్శించారు. అనంతరం గోపాల్‌రావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా

- అధ్యక్షుడు రమేష్ రెడ్డి



నవతెలంగాణ- సంతోష్ నగర్

దుర్గా భవానీ నగర్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని అధ్యక్షుడు రమేష్ రెడ్డి అన్నారు. ఈ మేంకు బుధవారం కాలనీ నాయకులతో కలిసి డ్రైనేజీ మరమ్మతులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్‌బీ ఎయిర్ టెక్ మిషన్ ద్వారా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాడలో డ్రైనేజీ ప్రవాహాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్రంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. కాలనీ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ వెంకట్, నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పని చేయించుకొని పైసలిస్తలేడు..

- కాంగ్రెస్ నేత కృష్ణారెడ్డి ఇంటి ఎదుట కార్మికుల ఆందోళన



నవతెలంగాణ - చైతన్యపురి

రాష్ట్రస్థాయి రాజకీయాల్లో చక్రం తిప్పగల నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చల్లమల్ల కృష్ణారెడ్డి.. పని చేయించుకొని పైసలిస్తలేడని కొంత మంది కార్మికులు బుధవారం ఆయన ఇంటి ఎదుట ధర్నాకు దిగ్గారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ఆర్కేపురంలోని గ్రీన్ హిల్స్ కాలనీలో నివాసం ఉండే మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చల్లమల్ల కృష్ణారెడ్డి ఈనెల 6 న ఆయన కుమారుడి వివాహం జరిగిందన్నారు. పెండ్లి కోసం డెకరేషన్ చేయించుకుని డబ్బులు ఇవ్వట్లేదని ఆరోపించారు. కృష్ణారెడ్డి దాదాపు రూ.7లక్షలు ఇవ్వాల్సి ఉందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి డబ్బు ఇవ్వకపోగా అడిగితే 'డబ్బులు ఇవ్వను ఏం చేసుకుంటారో చేసుకోండి' అంటూ బెదిరిస్తున్నాడంటూ వారు వాపోయారు. అనంతరం కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు, కూలీల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న చైతన్యపురి పోలీసులు అక్కడికి చేరుకొని బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తమకు డబ్బులు ఇప్పిస్తేనే ఇక్కడి నుంచి కదులుతామంటూ కార్మికులు భీష్మించు కూర్చున్నారు. చివరకు ఇరు వర్గాలతో పోలీసులు చర్చించి ఆందోళనను విరమింపజేశారు. కార్మికులకు అక్కడ నుంచి పంపించారు.

కాంగ్రెస్ పార్టీ కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తా

- రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి చల్లా నర్సింహారెడ్డి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండోసారి కూడా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా తనను నియమించినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కలిసి కట్టుగా పనిచేయాలని కార్యకర్తలు, నాయకులను కోరారు.

పరిసరాల పరిశుభ్రత కోసం కృషిచేస్తా

- కౌన్సిలర్ శంకర్



నవతెలంగాణ-బడంగ్ పేట్

పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీరాం కాలనీలో గల్ఫర్ మిషన్‌తో డ్రైనేజీలలో పేరుక పోయిన మట్టిని మున్సిపల్ సిబ్బందితో బుధవారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి రూ. కోట్ల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి.. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.



ప్రముఖ సీనియర్ సినిమా నటులు గౌతమ్ రాజు జన్మదినస్త సందర్భంగా స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమస్తలో గౌతమ్ రాజు కుటుంబ సభ్యులు, ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని పాల్గొన్నారు. **నవతెలంగాణ-అడిక్‌మెట్**

ఓయూలో కలేకూరి ప్రసాద్ వర్ధంతి

నవతెలంగాణ-ఓయూ



సామాజిక విప్లవకారుడు కలేకూరి ప్రసాద్ 10 వర్ధంతి కార్యక్రమం ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిర్వహించారు. అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలేకూరి ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంసా రాష్ట్ర నాయకులు దుగ్గి సురేష్, గాజుల నవీన్, ఇతర విద్యార్థి నాయకులు రాజేష్, సుధాకర్, కోరే మహేష్, భూతం రఘు, వేముల శివ, రవీ, సతీష్, నగేష్, వంశీ పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-అంబర్‌పేట



డ్రయినేజీ సమస్యల పరి ష్కారం కోసం కృషి చేస్తానని బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బురుజు గల్లీలో కలుషిత మంచి నీటి సరఫరా జరుగుతున్నదని స్థానికులు డివిజన్ కార్పొరేటర్ బి.పద్మ వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆమె వాటర్ వర్క్స్ మేనేజర్ మాజీద్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, డ్రైనేజ్ సూపర్వైజర్ లక్ష్మణ్‌తో కలిసి పర్యటించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలోనే డ్రైనేజీ, వర్షపు నీటి కాలువ, మంచినీటి పైపులైన్ల పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పూర్తి అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ సమస్య, కలుషిత మంచినీటి సమస్య, వర్షపు నీటి కాలువ సమస్యలు మాటిమాటికి రాకుండా తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రేటర్ మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్, రంగంపల్లి రాజు, మిరియాల శ్రీనివాస్, వెంకటేష్, రమేష్ ముదిరాజ్, నర్సింగ్‌రావు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఆత్మరక్షణ, శరీర దారుఢ్యానికి దోహదం

నవతెలంగాణ-అడిక్‌మెట్



ఆత్మరక్షణ, శరీర ధారుఢ్యంకు కరాటే దోదపడుతుందని బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలో కరాటే నేర్పించాలని సూచించారు. బుధవారం లలితనగర్‌లో గోల్డెన్ డ్రాగన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కరాటే శిక్షణ తరగతుల్లో శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ల ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. వేసవి సెలవులను విద్యార్థులు వృధా చేయకుండా కరాటే, స్విమ్మింగ్, ఇతర క్రీడలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ విక్కీతో పాటు పలువురు పాల్గొన్నారు.



ఘనంగా నిరంజన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పోలె నిరంజన్ జన్మదిన సందర్భంగా సందర్భంగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులతో గోల్నాక క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులిజాల గెల్వయ్య, నరేందర్, కరుణాకర్, యాదగిరి. చంద్ర మౌళి, మేడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య పరీక్షల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో



వరల్డ్ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ వారిచే పోలీసులకి ఉచిత ఆరోగ్య పరీక్షల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ కమిషనర్ శిల్పవల్లి, షీ టీమ్ సీఐ సునీత, మెడికవర్ హాస్పిటల్స్ క్లినికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శరత్ రెడ్డి, సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ ఉద్యోగస్తులందరికీ ఎత్తు, బరువు, బీపీ, ఈసీజీ, 2 ఎకో, కార్డియాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అకాల మరణాలకు ప్రధాన కారణాల్లో హైబీపీ ఒకటి అన్నారు. అధిక రక్తపోటు, హైపర్‌టెన్షన్ ఎలాంటి లక్షణాలను చూపకుండా ఏండ్ల తరబడి శరీరంలోనే ఉండిపోతుందన్నారు. అధికార లెక్కల ప్రకారం ప్రతి 8 మంది భారతీయుల్లో ఒకరు రక్తపోటుతో బాధపడుతున్నారు. శరీరంలో అధిక రక్తపోటును హైపర్ టెన్షన్ లేదా హై బ్లడ్ ప్రెషర్ అని కూడా అంటారు. ఈ సమస్య వచ్చిందంటే తీవ్రమైన గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, మెదడు సంబంధ రక్తనాళాల్లో ఇబ్బందులు వచ్చేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా ప్రవహించే వేగానికి విరుద్ధంగా రక్తం ప్రవహిస్తుండటం వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయి. దేశంలో రక్తపోటు ఉన్న వారిలో కేవలం 12శాతం మంది మాత్రమే బీపీని నియంత్రణలో ఉంచుకున్నట్టు తెలుస్తుంది. గుండెపోటు, స్ట్రోక్ వంటి హృదయ సంబంధ వ్యాధులకి రక్తపోటు ప్రధాన కారణం. ఇది మన దేశంలోని మొత్తం మరణాల్లో 1/3 వంతుగా ఉంది అని తెలిపారు. సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో 30, 40 ఏండ్ల వయసులో చాలా మంది గుండెపోటుకి గుర్వవడం మనం చూస్తూనే ఉన్నాం. వారందరూ ఫిట్, చురుగ్గా ఉన్నా గుండెపోటుతో మరణిస్తారు. అనారోగ్యకరమైన ఆహారం, జీవనశైలి మార్పులు, నిరంతర టెన్షన్ లేదా ఒత్తిడి, అధిక బీపీ, కుటుంబ చరిత్ర, ఊబకాయం/అధిక బరువు కొవ్వు ఆహారం, అదనపు ఉప్పు తీసుకోవడం, ధూమపానం, అధిక మద్యపానం, హైపర్ టెన్షన్ అతి తీవ్రస్థాయికి పెరిగినపుడు విపరీతమైన తలనొప్పి నిద్రలేమి, చూపు మసకబారతం, విపరీతమైన అలసట, చెవుల్లో రింగుమని శబ్దాలు రావడం, శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది, గుండె దడ, తికమక పడటం లక్షణాలు కనిపిస్తాయి. గుండెకు రక్తం అందించే ధమనులు కుచించుకుపోతాయి. మెదడులో రక్తనాళాలు చిట్లిపోయి పక్షవాతం రావచ్చు. కళ్ల దెబ్బతింటాయి. మూత్రపిండాలు, గుండె పనితీరు మందగించి ప్రాణాలకు ముప్పు రావచ్చు. హైపర్‌టెన్షన్‌ను సులువుగా అదుపు చేయవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం, మంచి అలవాట్లతో నిరోధించవచ్చు. ప్రమాదకర స్థాయికి చేరకుండా నిరోధించేందుకు జాగ్రత్తగా చికిత్స అందించాలి. ప్రతి ఏడాదీ తప్పకుండా గుండె పరీక్షలు చేయించుకోవడం మంచిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ డాక్టర్ హెడ్ మాత ప్రసాద్, మార్కెటింగ్ హెడ్ ఎంకే.గంగాధర్ ప్రసాద్ పాల్గొన్నారు.

18 ఏండ్ల యువకుడికి మెలితిరిగిన వృషణాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



వృషణాలు మెలితిరిగి, తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న 18 ఏండ్ల యువకుడికి నగరంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)కి చెందిన యూరాలజిస్టులు తక్షణ చికిత్స చేసి ఊరట కల్పించారు. తద్వారా అతడు ఓ వృషణం కోల్పోకుండా చూడగలిగారు. వృషణం మెలితిరగడం వల్ల వచ్చిన తీవ్రమైన నొప్పి, ఇతర సమస్యలను పరిష్కరించారు. అసలు ఎందుకిలా అయ్యిందని ఆరాతీస్తే.. హస్తప్రయోగం కారణంగానే ఇదంతా జరిగినట్టు తేలింది. కారణం ఏదైనా.. వృషణాలు మెలితిరిగినపుడు వీలైనంత వెంటనే వైద్యచికిత్స చేయించాలి. అవసరాన్ని బట్టి మందులతో లేదా శస్త్రచికిత్స చేయడం ద్వారా వృషణాన్ని శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం తప్పుతుంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ ఏఐఎన్‌యూకు చెందిన కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ రాఘవేంద్ర కులకర్ణి, యూరాలజిస్టు డాక్టర్ సూరజ్ పిన్ని తెలిపారు. "హైదరాబాద్ నగరానికి చెందిన ఈ యువకుడికి తొలుత ఎడమ వషణంలోనూ, గజ్జల్లోను నొప్పి రావడంతో ఏఐఎన్‌యూకు తీసుకొచ్చారు. వైద్య పరీక్షలు చేస్తే కొద్దిపాటి సమస్య తప్ప అన్నీ సాధారణంగానే ఉన్నాయి. ఎడమ వషణానికి స్క్రోటల్ డాప్లర్ స్కాన్ చేయగా రంగు, ఫిల్లింగ్ పాటర్న్ అన్నీ మామూలుగానే కనిపించాయి. కానీ, ఎడమ వైపు ఎపిడైడిమిస్ మాత్రం బాగా లావుగా కనిపించింది. మూత్ర పరీక్ష కూడా సాధారణంగానే ఉంది. అయితే, ఇంటర్మిటెంట్ టెస్టిక్యులర్ టోర్షన్ (ఐటీటీ) ఉంటుందన్న అనుమానాన్ని ఆ యువకుడితో పాటు అతడితోపాటు వచ్చిన తల్లికి కూడా చెప్పాం. అందుకు శస్త్రచికిత్సే పరిష్కారమని వివరించాం. నాలుగు రోజుల తర్వాత నొప్పి బాగా ఎక్కువ కావడంతో యువకుడిని మళ్లీ ఏఐఎన్‌యూకు తీసుకొచ్చారు. ఎడమ వైపు అండకోశంలో నీరు బాగా చేరినట్టు గుర్తించాం. మిగిలిన వైద్య పరీక్షలు కూడా చేసిన తర్వాత వషణాలకు రక్తాన్ని సరఫరా చేసే స్పెర్మాటిక్ కార్డ్ మెలితిరిగిందనీ, దానివల్ల వృషణాలు బాగా మెలికపడ్డాయని తెలిసింది. దాంతో వెంటనే ఆ యువకుడికి శస్త్రచికిత్స చేయడంతో నొప్పి తగ్గింది, వృషణాన్ని కూడా కాపాడగలిగాం" అని డాక్టర్ రాఘవేంద్ర కులకర్ణి తెలిపారు. డాక్టర్ రాఘవేంద్ర కులకర్ణి మరి వివరాలు చెబుతూ "ఆ యువకుడు తొలిసారి వచ్చినప్పుడే ఐటీటీ కావొచ్చన్న చర్చ వచ్చింది. రోగి, అతడి తల్లి కూడా మొదట్లో శస్త్రచికిత్స వద్దనడంతో ముందు తాత్కాలికంగా యాంటీబయాటిక్‌లు, నొప్పి నివారణ మందులు ఇచ్చాం. ఐటీటీ సమస్య వచ్చినప్పుడు యూరాలజిస్టులు స్క్రోటల్ ఎక్స్‌ప్లొరేషన్ విషయంలో ముందడుగు వేయాలి. లేకపోతే వృషణాలు పాడయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. యువకుడు మందులు వేసుకున్నా ఆ తర్వాత మూడు నాలుగు రోజుల్లో మరో రెండుసార్లు ఎడమవైపు వృషణం తీవ్రంగా నొప్పి పుట్టింది. దాంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వృషణం చుట్టూ నీరు చేరింది. స్కాన్ చేసి చూసిన తర్వాత యువకుడు, అతడి తల్లిదండ్రులు కూడా శస్త్రచికిత్సకు అంగీకరించారు. చూసిన తర్వాత మేం అనుకున్నట్లుగానే ఎడమ వృషణం నీలిరంగులోకి మారిపోతోంది, దాని చుట్టూ పెద్ద మొత్తంలో నీరు చేరింది. స్పెర్మాటిక్ కార్డ్ అపసవ్య దిశలో మెలితిరిగింది. దాన్ని సరిచేయగానే వృషణం రంగు సాధారణ స్థితిలోకి వచ్చింది" అని వివరించారు.

గురుకుల జూనియర్ లెక్చరర్స్ దరఖాస్తుల గడువును పెంచాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో



గురుకుల జూనియర్ లెక్చరర్స్ దరఖాస్తుల గడువును పెంచాలని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.చంద్రమోహన్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని గురుకుల జూనియర్ కాలేజీల్లో కొంత కాలంగా ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తూ చివరి తేదీ 17 మే 2023 విధించిందన్నారు. అయితే సాంకేతిక కారణాలతో గత మూడు రోజుల నుంచి సర్వర్ పని చేయకపోవడంతో చాలామంది దరఖాస్తు చేసుకోలేకపోయారని తెలిపారు. సమస్యను దష్టిలో పెట్టుకొని మూడు రోజుల గడువు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



నిమ్స్ డైరెక్టర్‌కు ధన్యవాదాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ డైరెక్టర్‌కు ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. నిమ్స్‌లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను మంత్రి హరీశ్‌రావు చొరవతో డైరెక్టర్ డాక్టర్ బీరప్ప బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి దఫాగా పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పదోన్నతులకు అవలంభించాల్సిన అన్నీ నిబంధనలు పక్కగా పాటించి అందరికీ న్యాయం చేశారనీ, ఇంకా దశల వారీగా అరులైన వారందరికీ కూడా ఇస్తామని చెప్పారు. దీంతో నిమ్స్ నాన్ ఫ్యాకల్టీ యూనియన్ అధ్యక్షుడు సత్యగౌడ, గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పొట్లభర్తిని రాజ్ కుమార్, నిమ్స్ తెలంగాణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాజ్ కుమార్, శ్రీనివాస్ రావు, ఎ.శ్రీనివాస్ రావు, అంజలి, సుజాత, కృపా రాణి, వేణు గోపాల్ స్వామి, తదితరులు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.

విద్య పేరుతో ప్రయివేటు స్కూల్స్ వ్యాపారం

నవతెలంగాణ-ధూల్‌పేట్



విద్య పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ అన్నారు. బండ్లగూడ మండలంలో ప్రవేట్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బండ్లగూడ డిప్యూటీ డీఈఓ విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య పేరుతో వ్యాపారం చేస్తు ప్రైవేట్ స్కూల్ ఆగడాలు రోజురోజుకీ మితిమీరి పోతుందన్నారు. స్కూల్ 2023-24 సంవత్సరం అకాడమీ ప్రారంభం కాకముందే ఫీజులు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. విద్య నాణ్యత మీద పెంచని ఆలోచనలు విద్య పేరుతో స్కూల్ ఫీజులు పెంచుతూ స్కూల్లోనే బుక్స్ తీసుకోవాలనీ, యూనిఫామ్, టై, బెల్ట్, ఎక్స్ట్రాక్టివిటీస్ బుక్స్, స్టేషనరీ ఐటమ్స్ అనేక రకాల పేరుతో మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి అనేక రకాలుగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. స్కూల్ యాజమాన్యులు స్కూల్లో ఉండాల్సిన లైబ్రరీ, సైన్స్ లాబ్, ప్లే గ్రౌండ్స్, మంచినీళ్లు, క్వాలిఫై టీచర్స్ ఇలాంటి సౌకర్యంలో కల్పించడంలో శ్రద్ధ చూపకుండా స్కూల్ ఫీజులు పెంచడంలో ప్రాధాన్యత చూపుతున్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు, పిల్లలు స్కూలు చదివించాలంటే ఇలాంటి కొత్త రకాల ఆక్టివిటీస్ పెట్టి ఫీజులు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేయడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు చెల్లించాలేని పరిస్థితుల్లో విద్య నుండి దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా స్కూల్ ఫీజులు పెంచకుండా నాణ్యత పెంచే విధంగా స్కూల్ యజమాన్యం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పట్టణం కార్యదర్శి యన్.కోటిరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు జె.శంకర్ నాయక్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు చదువులతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలి

- ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ- నాగోల్.

పిల్లలను కేవలం చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ కూడా రాణించేలా ప్రోత్సహించాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం రాత్రి నాగోలు డివిజన్‌లోని బండ్లగూడ లో గల వీ స్పోర్ట్స్ లో జరిగిన ఫుట్‌బాల్ ఇంటర్నల్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య





అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను చదువులతో పాటు వారికి ఇష్టమైన క్రీడలను గుర్తించి ప్రోత్సహిస్తూ రాణించేలా చూడాలని అన్నారు. ఒకవైపు చదువుతూ మరోవైపు క్రీడల్లో ఆసక్తిని కనబరుస్తూ రెండింటిలో రాణిస్తూ తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి పెట్టాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా క్రీడా మైదానాలు నిర్మాణాలు చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తు న్నారని, అదేవిధంగా వారికి ఉద్యోగాల్లో కూడా అవకాశాలు కల్పించినట్లు ఆయన వివరించారు . క్రీడాకారులుగా క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో విజయాలు సాధించి దేశానికి ,తెలంగాణ రాష్ట్రానికి, మీ మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆయన అన్నారు. గెలుపు, ఓటములు ముఖ్యం కాదని ప్రతి ఆటను స్పోర్టివ్ గా తీసుకొని క్రీడాకారులు స్ఫూర్తితో ఆడాల ని కోరారు. ఈనెల 17 నుంచి 26 వరకు జరిగే ఈ క్రీడల్లో 9 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జి ఈ ఓ హెల్త్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ రామ్ రెడ్డి ,కోచ్ సుధీర్ పి నరేష్, రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు



యువకుడిపై రౌడీ షీట్ ఓపెన్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

అబ్దుల్లాపుట్ మెట్ మండల పరిధిలో బాటసింగారం గ్రామానికి చెందిన మాదారం సాయి కార్తిక్ ఏ మున్న అనే యువకుడు పై రౌడీ షీట్ ఓపెన్ చేశామని అబ్దుల్లాపూర్ మెట్ సీఐ మన్మోహన్ యాదవ్ తెలిపారు. ఆ యువకుడిపై అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ లో మొత్తం 05 కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. అందుకు సంబంధిం చిన వివరాలు.. 2019లో లైంగికదాడి కేసు, 2022 లో రాబరీ కేసు, ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి బెదిరించిన కేసు, 2023 లో కొట్లాట , ఇద్దరు మైనర్ యువ తులను ప్రేమ పేరుతో వెంటపడి, వేధించడం తో పోక్సో కేసు నమోదు చేసి జైల్ కు పంపించారు. ప్రస్తుతం ఇతను జైలులో ఉన్నాడని పోలీసులు తెలిపారు. అతని ప్రవర్త నలో ఎలాంటి మార్పు లేకపోవడంతో, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తం రెడ్డి అనుమ తితో రౌడీ షీట్ ఓపెన్ చేశారు. తరుచూగా నేరాలకు పాల్పడే వారిపై పి. డి యాక్ట్ పెట్టడం జరుగుతుందని సీఐ తెలిపారు. శాంతి భద్రత లకు విఘతం కల్గించకుండా, నేర రహిత సమాజం కోసం సహకరించాలని కోరారు.

'కీసర సర్పంచ్ భర్త పై చర్యలు తీసుకోండి'

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



కీసర గ్రామ పంచాయతీ వ్యవహారాల్లో తల దూరుస్తూ కీసర సర్పంచ భర్త నాయకపు వెంకటేష బెదిరింపులకు గురి చేస్తున్నాడని, అతని పై అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కీసర అంబెడ్కర్ ప్రధాన చౌరస్తాలో బీజేపీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లాల తిరుమల్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్ లు పార్టీ నాయకుల తో కలిసి అంబెడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. గ్రామ ప్రజలు పన్నుల రూపం లో పంచాయతీకి లక్షల రూపాయలు చెల్లిస్తారని, అట్టి ధనాన్ని గ్రామ మౌలిక వసతులకు నిబంధనల మేరకు వినియోగిస్తారని అన్నారు. కీసరలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సమాచార హక్కు చట్టం ద్వారా ఖర్చులు నివేదిక తీసుకొని అవకతవకలు జరిగినట్టు గుర్తించి జిల్లా అధికారులకు పిర్యాదు చేశాడని చెప్పారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారి డిఎల్పీఓతో విచారణ చేయిస్తే లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగినట్టు నివేదిక పేర్కొన్నారని అన్నారు. మంగళవారం జరిగిన గ్రామసభలో అధికారులు ఇచ్చిన నివేదికను బండారు శ్రీనివాస్ రెడ్డి ప్రస్తావించగా సర్పంచ్ భర్త అసహనంతో గ్రామ సభ సాక్షిగా ఇష్టం వచ్చినట్లు భూతులు తిట్టారని ఆరోపించారు. పంచాయతీలో జరిగిన అవకతవకలను ప్రశ్నిస్తే దాడులకు తెగబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీసులకు పిర్యాదు చేసినట్టు తెలిపారు. జిల్లా, మండల పార్టీ ఆద్వర్యంలో న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం బీజేపీ నాయకులు ప్రధాన చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాగుల అశోక్ ముదిరాజ్ జిల్లా అధికార ప్రతినిధి, బాలరాజు మండల ప్రధాన కార్యదర్శి, దానోళ్ళ మల్లేష్, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి బోగరం ఎంపీటీసీ,కొలిచెలిమి, కృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు, నల్ల వెంకట్ రెడ్డి, బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు, బీజెవైఎం మండల అధ్యక్షులు పవన్ గౌడ్, ఐలయ్య కార్యవర్గ సభ్యులు, మెట్టు కృష్ణ జిల్లా నాయకులు, బీజేపీ బూత్ అధ్యక్షులు అంజి, ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాడమీల పేరుతో కాలేజీలు నడుపుతున్న విద్యాసంస్థలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో వందల సంఖ్యలో అకాడమీల పేరుతో కాలేజీలు నడుపుతూ తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తూ.. లక్షల రూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జావేద్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గుర్తింపు లేకుండా అపార్టుమెంట్లు, చిన్న చిన్న ఇండ్లలో ఇంటర్మీడియట్ క్లాసులు అకాడమీల పేరుతో నడిపిస్తూ.. రెండు లక్షల నుంచి 5 లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అకాడమీ దందా తెలిసినా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం చూసీచూడనట్టు వ్యవరిస్తుందని ఆయన మండిపడ్డారు. ఫైర్ సేఫ్టీ లేకుండా ఇరుకు గదుల్లో విద్యార్థుల్ని కూర్చోబెట్టి వాళ్ల జీవితాలతో ఆటలాడుకుంటున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జావేద్ డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

చింతల్ డివిజన్ అభివృద్ధే ధ్యేయం..



- కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

పార్టీలకతీతంగా చింతల్ డివిజన్‌ను అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని కార్పొరేటర్ మొహమ్మద్ రషీద రఫీ అన్నారు . బుధవారం డివిజన్ పరిధి రోడ మెస్త్రీ నగర్" ఏ" లో రూ 45 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో గల అన్ని కాలనీల్లో మురికివాడల ప్రాంతాలను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామ న్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా మంత్రి కేటీఆర్ సారథ్యంలో జీహెచ్ఎంసీకి అధిక నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. దానిలో భాగంగానే ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు షానవాజ్, చింతల్ డివిజన్ యూత్ ప్రధాన కార్యదర్శి నిజాం,చింతల్ డివిజన్ మహిళా ప్రధాన కార్యదర్శి సావిత్రి,చింతల్ డివిజన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సాజిత్,డివిజన్ స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు సాయికిరణ్, సీనియర్ నాయకులు ఆదిల్, ముంతాజ్ బేగం,వసంతమ్మ షాజనా బేగం, మూర్తి, గుండమ్మ, తులసి, ఈసా, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

డివిజన్‌లో వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ రవీందర్

నవతెలంగాణ - బాలానగర్



నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఎప్పటికప్పుడు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం డివిజన్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం సర్కిల్ సంబంధిత అధికారులతో కలసి డివిజన్ పరిధిలోని గీతానగర్, నవ జీవన్ నగర్ లో పాదయాత్ర నిర్వహించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాల అమలుకు సంపూర్ణంగా నిధులు మంజూరులో ఎమ్మెల్యే సహాయ సహకారంతో డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచామని ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి చేశామని మిగిలిన అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. జిహెచ్ఎంసి ఏఈ రషీద్, ఎలక్ట్రికల్ ఏఈ మహమ్మద్ అక్బర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ వినియోగదారుల రక్షణ, భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం సంచార్ సాథీ పేరుతో నూతన పోర్టల్ ను ఆవిష్కరించిందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని టెలికాం ప్రత్యేక డీజీ అశోక్ కుమార్ సూచించారు . మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ ఈ పోర్టల్ ను ప్రారంభించారు.

నవతెలంగాణ-బేగంపేట





భూత వైధ్యుడికి ఉన్న డిమాండ్.... రాత వైద్యుడికి లేకపాయే..!

నవతెలంగాణ-హయత్ నగర్

రోగం తగ్గాలంటే వైద్యుని దగ్గరకు వెళ్లాలి కానీ టెక్నాలజీ ఇంత విస్తరిస్తున్నా కొందరు మాత్రం భూత వైద్యులను ఇంకా సంప్రదించడం ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది. అలాగే వారి అజ్ఞానాన్ని భూత వైద్యులు క్యాష్ చేసుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అవగాహన కల్పించాలని వైద్యులు కోరుతున్నారు. తాజాగా హయత్‌నగర్, మన్సురాబాద్ డివిజన్లలో అలాంటి ఘటనలు జరిగాయి. ఆధునిక యుగంలోనూ కొందరికి శాస్త్రీయత ఎక్కడా కనిపించడం లేదు. ఇదే అదనుగా వారి అంధ విశ్వాసాన్ని సాకుగా తీసుకుని ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. భూత వైద్యులు. ఏదయినా వైద్యం శాస్త్రీయత దృక్పథంతో రోగాన్ని నివారించే దిశగా ఉండాలి.

భూత వైద్యులు నగరంలో, గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ జనాలు రద్దీ గా ఉన్న చోట ఉప్పు,నిమ్మకాయ, మిరపకాయలు, పసుపు,కుంకుమ లతో తాయాత్తులు కట్టి జబ్బు నయం చేయవచ్చని నమ్మబలకడం చేస్తుంటారు. దానికి తోడు ఆ ప్రాంత పరిధిలో భూత వైద్యుల మనుష్యులు సైతం అధిక ప్రచారం చేయడం తో అక్షరాస్యత కల్గిన ప్రజలు, నిరక్షరాస్యత కల్గిన వారిని కూడా నమ్మిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇక ప్రజల ప్రాణాలు కాపాడాలని వైద్య కోర్సులు చేస్తూ ప్రభుత్వం కనుసన్నల్లో రోగులకు సేవలు అందిస్తున్నారు వైద్యులు. కాలాన్ని,డబ్బు ను వెచ్చించి వైద్య కోర్సులు నేర్చుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలి అనుకుంటుంటే వారికి భూత వైద్యులతో తలెత్తుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదని చెప్పవచ్చు. ప్రభుత్వం చొరవ తీసుకుని సంబంధిత అధికారులు భూత వైద్యులపై నిఘా పెట్టాలని రాత వైద్యులు కోరుతున్నారు.

రవీంద్ర భారతి లో ఘనంగా కవి వారం పుస్తకావిష్కరణ సభ



నవతెలంగాణ-సంతోష్ నగర్

తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల రవీంద్రభారతిలో నిర్వహించిన కవివారం పుస్తకావిష్కరణ సభ ఘనంగా జరిగింది అని తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బెల్లంకొండ సంపత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.. పుస్తకావిష్కరణ చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు సుప్రసిద్ధ కవి, విమర్శకుడు ఆచార్య నందినీ సిద్ధారెడ్డి మాట్లాడుతూ సోమవారం కవి సమ్మేళనం పేరుతో వాట్సప్ గ్రూపును ప్రారంభించి కొత్త, పాత తరాల వర్ధమాన కవులను ప్రోత్సహించడం ముదావహం అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసిద్ధ కవి, గాయకుడు, ప్రస్తుత శాసనమండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్ ఉపన్యసిస్తూ, ఈ విధంగా టెక్నాలజీని ఉపయోగించుకొని తెలంగాణ సాహితీ ప్రక్రియలను అభివృద్ధి పరచడం, 33 మంది కవుల కవితలను పుస్తక రూపంలో సంకలనం చేసి రికార్డుగా భద్రపరచడం నేడు అత్యవసరమైన గొప్ప సాహితీ కార్యంగా అభివర్ణించారు. తెలంగాణ రచయితల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, యూనివర్సిటీ ప్రొఫెసర్లు వేదవతి ,రఘు మాట్లాడుతూ సోమవారం కవుల కవిత్వం వస్తువు ,శిల్పం, అలంకారాలు, తెలుగు భాష నుడికారాలు ,నూతన పదబంధాలు ,వినూత్న పద ప్రయోగాలు, తెలంగాణ భాషా పలుకుబడులతో నిండి కొత్త తరం తెలంగాణ భాషా సాహిత్యాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నట్లు ఉందన్నారు అమెరికాలో స్థిరపడి ఉంటూ ఈ సాహితీ యజ్ఞంలో పాల్గొంటున్న రచయితలు వేణు నక్షత్రం, డాక్టర్ కొండపల్లి నిహారిని సాంకేతిక పర్యవేక్షణ చేయడం, కవి జగ్గయ్య సాహితీ యాత్రను కొనసాగించడం హర్షణీయం అని ప్రసిద్ధ కవులు, అనువాదకులు, విమర్శకులు, సమీక్షకులు డాక్టర్ రూప్ కుమార్ డబ్బీకార్ ,గజేంద్ర రెడ్డి, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ ,కందాళై రాఘవాచార్యులు, వేణు శ్రీ సుదర్శనం, దాసరి మోహన్, పి. బక్కారెడ్డి, వి. శంకర్ .య, తూర్పు మల్లారెడ్డి, కొనియాడారు. పుస్తకానికి చక్కటి ముఖచిత్రం అందించిన అహోబిలం ప్రభాకర్ , కవితా రచనా సహకారం అందించిన కవులు నల్లగొండ రమేష్, నరేష్ చారి, గుండెల్లి ఇస్తారి, నక్క హరికృష్ణ, ముదిగొండ సంతోష్, సాలగ్రామ గిరి, తిరుపాల్, డాక్టర్ సరోజ వింజామర , రుక్సానా, భానుజ, దుగ్గి గాయత్రి ,దేవనపల్లి వీణా వాణి, బండారు పుష్పలత , రాములు, ఎరుకల యాదయ్య, రామదాసు, నరసింగం, తదితరులు పాల్గొని సభను జయప్రదం చేశారు అని రవీంద్ర భారతి సంచాలకులు ప్రసిద్ధ కవి, వక్త ,మామిడి హరికృష్ణ హర్షం వెలిబుచ్చారు

నవతెలంగాణ

మంత్రి ఇలాకాలో జోరుగా అక్రమ నిర్మాణాలు..!

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- భారీగా మున్సిపల్ ఆదాయానికి గండి



నవతెలంగాణ-మేడ్చల్

మంత్రి మల్లారెడ్డి సొంత ఇలాక అయిన గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడ 6వ వార్డులో మంత్రి మల్లారెడ్డి యూనివర్సిటీ, బడాబడా విద్యా సంస్థలు ఉండడంతో హాస్టల్స్‌కు భారీగా డిమాండ్ పెరిగింది. ఆ డిమాండ్‌ను క్యాష్ చేసుకోవాలనే ఉద్దేశంతో కొంతమంది నిర్మాణదారులు రెండంతస్తుల భవనానికి అనుమతులు తీసుకొని మూడు నుంచి నాలుగు ఆ పై అంతస్థుల వరకు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ఓ కౌన్సిలర్ ఇలాంటి అక్రమ నిర్మాణం చేపట్టడం పట్ల పలువురు మున్సిపల్ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మున్సిపల్ ఆదాయానికి భారీగా గండికొడుతున్న అక్రమ నిర్మాణాలపై సంబంధిత మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులుకన్నెత్తిచూడకపోవడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి అట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణాల పై మున్సిపల్ కమిష్నర్ రాములు ను వివరణ కోరగా మున్సిపల్ పరిధిలో 30 అక్రమ నిర్మాణాలను గుర్తించామని వారికి త్వరలో నోటీసులు అందజేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదటిసారి నోటీసులు ఇచ్చినా వారు స్పందించకపోతే ఫైనల్ షోకాజ్ నోటీసులు అందించి టాస్క్ ఫోర్స్ అధికారులకు నివేదిక అందజేస్తామని చెప్పారు.



కంటి వెలుగు.. పేదల భవితకు పునాది



- మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

కంటి వెలుగు పేదల భవితకు పునాదిలాంటిదని, ప్రజలు కంటి సమస్యలతో బాధపడొద్దని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పేదల కండ్లల్లో వెలుగులు నింపుతున్నదని జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లోని 15వ డివిజన్‌లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నాయని అన్నారు జవహర్‌నగర్‌లో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి వెలుగుతో అంధత్వ నివారణ రాష్ట్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, అరోగ్య విస్తరణ అధికారి షౌకత్‌అలీ, ఆశావర్కర్లు, డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేపీ ఓబీసీ సమ్మేళనం

నవతెలంగాణ-ఓయూ

బీజేపీ ఓబీసీ మోర్చా సమ్మేళనం నేడు నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్‌లో జరుగుతుందని బీజేపీ ఓబీసీ మోర్చా నగర ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ అన్నారు. ఈ సమ్మేళనానికి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ హాజరవుతున్నందున నగరం నుంచి పెద్ద ఎత్తున ఓబీసీలు తరలి రావాలని పిలుపునిచ్చారు. బుధవారం తార్నాక లాలాపేటలోని తన నివాసంలో ఓబీసీ ముఖ్య నేతల సమావేశంలో గణేష్ పిలుపు ఇచ్చారు. సుక్క గణేష్ మాట్లాడుతూ ఓబీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఓబీసీ గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సమ్మేళనానికి ఓబీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, కనకట్ల హరి, శారద మల్లేష్, అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, ఆకారం రమేష్, ప్రకాష్, అండం విజయ్, ఆకుల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, ఆకుల సంపత్, పోచయ్య యాదవ్, ప్రమోద్, వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రామ్‌వర్మ, కన్నాభిరామ్ పాల్గొన్నారు.

కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని వినతి



నవతెలంగాణ-మల్కాజిగిరి

తమ కాలనీలో కుక్కలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటి నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతూ శక్తి మహిళామండలి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ అధ్యక్షురాలు రె. అనురాధరెడ్డి బుధవారం మున్సిపల్ కమిషనర్ గోదుమల రాజుకు వినతి పత్రాన్ని సమర్పించారు. అంతకు ముందు స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన ఆయనను ఆయన కార్యాలయంలో మహిళామండలి సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సమస్యలను ఆయన దృష్టికి తీసుకపోగా వెంటనే స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకునే వారని గుర్తుచేశారు. తన జీవితంలో ఇంకా ఎన్నో అత్యున్నత పదవులు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు దస్రంకార్ జ్యోతిభాయి శక్తి మహిళామండలి సభ్యురాలు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో స్టాఫ్ నర్సు అభ్యర్థుల ప్రొవిజినల్ జాబితా

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి గతేడాది నవంబర్ 23వ తేదీన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజినల్ జాబితా జిల్లా అదికారి వెబ్‌సైట్ www.hyderabad.telangana.gov.in లో ఉంచినట్టు హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి ఒక ప్రకటనలో తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభ్యర్థులు వాటికి సంబంధించిన సరైన ఆధారాలను ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

యువత టెలికమ్యూనికేషన్స్ పై అవగాహన పెంచుకోవాలి

- కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్స్ రాకేష్ కుమార్ సింగ్



నవతెలంగాణ6కల్చరల్

నేడు టెలి కమ్యూనికేషన్స్ రంగం విస్తతంగా పెరిగిందని, సెల్ ఫోన్ వినియోగదారుల సంఖ్య దేశంలో అధికం గా పెరిగిందని ఇట్టి పరిస్థితుల్లో యువత ఈ రంగం గురించి అవగాహన పెంచుకోవాలని కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ (గణాంక శాఖ) రాకేష్ కుమార్ సింగ్ సూచించారు. నగర కేంద్ర గ్రంథాలయంలోని సమావేశ మందిరం లో ప్రపంచ టెలి కమ్యూనికేషన్స్ దినోత్సవం సందర్భంగా మహిళలు గిరిజన గ్రామీణ జనాభాలో సాధికారతకు టెలికాం సాంకేతిక వినియోగం అంశం పై యువతకు వ్యాస రచన వకత్వ పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో యువత పోటీలో పాల్గొనగా వ్యాస రచనలో ప్రవీణ్, ఆంజనేయులు, ప్రవల్లిక ప్రథమ ద్వితీయ తతీయ స్థానాల్లో విజేతలు కాగా వక్రుత్వం లోప్రతీక్, మహేష్, తిరుపతి లు ప్రథమ ద్వితీయ , తతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి నగదు బహుమతితో పాటు పోటీల్లో పాల్గొన్న వారికి ప్రశంస పత్రాలు బహుకరించి రాకేష్ కుమార్ సింగ్ మాట్లాడారు. మూడు సంవత్సరాల్లో 6జీ దేశ మంతా అందు బాటులోకి వస్తుందని దీనిపై అధ్యయనం వేగవంతం జరుగుతోందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ను యువత విస్తతంగా ఉపయోగించు కొంటోందని, సామాజిక మాధ్యమాలు ప్రాధాన్యత పెరిగిందని చెప్పారు. అయితే వీటి పట్ల జాగ్రత గా వుండాలని తమ సమాచారం పంచుకునే విషయంలో గోప్యత భద్రత పాటించాలని ఆయన సూచించారు. వేదిక పై జాయింట్ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ చొంగ్రాలియన్ మెచక్ సంపర్ డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్స్ (గణాంక శాఖ) డి. సురేఖ తో పాటు టెలికమ్యూనికేషన్స్ అధికారులు పలువురు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరించిన బీఎల్ఆర్

నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి డివిజన్ భరత్ నగర్ లో ఆటో యూనియన్ సంఘం టీప అండ్ వీడీప జెండాను ఆవిష్కరించిన టీప అండ్ వీడీప గౌరవ అధ్యక్షుడు, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జెండా ఆవిష్కరణ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుంటానన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, టీప అండ్ వీడీప రాష్ట్ర అధ్యక్షుడు నభి, యూనియన్ నాయకులు భాస్కర్ రెడ్డి, రమేశ్, సర్దార్, సతీశ్ గౌడ్, బాలు యాదవ్, శివ, రవి, రాజు, కష్ణ, వినోద్, కమలాకర్, ఆకాశ్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మల్కాజిగిరి



మల్కాజ్‌గిరికి చెందిన రామకష్ణకు నిమ్స్‌లో ఎడమ కాలు చికిత్స నిమిత్తం రూ. 1 లక్ష 25 వేల ఎల్ఓసీని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి అధికార ప్రతినిధి జీఎన్‌వీ సతిష్ కుమార్, శేషు కుమార్, కన్నా, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరిస్తా

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ-నాచారం

కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. నాచారం డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో గతంలో ఏర్పాటు చేసిన పైపులైన్‌లు 8 అడుగుల లోతులో ఉండడంతో నిత్యం మంచినీరు కలుషితంగా సరఫరా అవుతుందని ప్రజలు వెల్లడించారు. దీంతో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, సిబ్బంది కలిసి బుధవారం కార్పొరేటర్ కాలనీలో పర్యటించారు. శ్రీ రాఘవేంద్ర నగర్‌లోని కాలనీలోని 3, 5, 7 వీధుల్లో పైప్‌లైన్ సమస్యను తక్షణమే ఓఆర్ఆర్ ఫేస్ 2 భాగంగా నూతన హెచ్‌డీపీ పైప్ లైన్లను ఏర్పాటు చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. మిగిలిన వీధుల్లో రోడ్ల నిర్మాణం రూపొందించిన తర్వాత పూర్తిగా మంచినీటి పైప్ లైన్‌లను ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగారావు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, విఠల్ యాదవ్, కట్ట బుచ్చి గౌడ్, చంద్రశేఖర్, రఫీక్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, సివరేజ్ సూపర్వైజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-నాచారం



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారి ఎన్ఎఫ్‌సీ నగర్‌కు చెందిన వాటర్ స్టాగ్ నేషన్ పైప్ లైన్‌లు, సిసి రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ స్టాగ్ పైప్ లైన్ సక్రమంగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికి రోడ్లపైకి మురుగునీరు, వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలంటే నూతన వాటర్ స్టాగ్ లైన్ ఏర్పాటు చేయాలని భావించి వెంటనే అధికారులతో చర్చించి రూ. 12 లక్షల వ్యయంతో పైప్‌లైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అభివద్ధి పనులను కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి, స్థానిక నాయకులు తండా వాసు గౌడ్, పైళ్ల ప్రవీణ్, రఘు, శ్రీకాంత్, శీలం ప్రవీణ్, జితేందర్, రాజు, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నగరంలో రోజు రోజుకూ పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజల దప్పికలను తీర్చేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు కోరారు. బుధవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.మొక్కలను పెంచకపోవడమే ఇందుకు కారణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరితహారం పేరిట మొక్కలు నాటి ఫోటోలకు ఫోజులు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదనీ, మొక్కలు చెట్లుగా మారేంత బాధ్యత తీసుకోవాలన్నారు.